

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 20, మే 2025 16 పేజీలు





2వ పేజీలో...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** :వానాకాలం సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈనెల 27న ఋతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని జూన్ 12 నాటికి రాష్ట్రమంతా రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ఈసారి తొందరగానే రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే అక్కడక్కడ అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వాతావరణం చల్లబడుతూ వస్తుంది. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని అదునులో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులపై.. నిఘా!

- నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్
- తనిఖీలు చేయనున్న టాస్క్ ఫోర్స్
- రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా
- జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాల కేటాయింపు
- 50శాతం రాయితీపై విత్తనాల సరఫరాకు ధరల నిర్ణయం

**అక్రమ దందాపై అప్రమత్తం**

వ్యవసాయ శాఖ అధికారులు కూడా వానాకాలం పంటల సాగు వివరాలను సిద్ధం చేసుకున్నారు. ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు ఈ వానాకాలంలో సాగు చేస్తారో కార్యాచరణను రూపొందించారు. అందుకు అనుగుణంగానే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు. సీజన్ ప్రారంభమైందంటే మార్కెట్లోకి నకిలీ విత్తనాలు దర్శనమిస్తుంటాయి. ప్రతి సంవత్సరం ఈ తంతు జరుగుతూనే ఉంది. అక్కడక్కడ నకిలీ విత్తనాలు పట్టుబడటం కేసులు నమోదు చేయడం జరుగుతూ వస్తుంది. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు కమిటీగా ఏర్పడి ఎరువుల

- -సామాన్యులకు అందని ద్రాక్షలా ప్రభుత్వ వైద్యం
- -ఐదుగురు వైద్యులు డిప్యూటేషన్‌పైనే ఉన్న వైనం
- -మధ్యాహ్నం అయితే వారు మాయం
- -ఆ తరువాత నర్సులతోనే శిరోధార్యం
- -రెగ్యులర్ వైద్యులను నియమించడంలో ప్రభుత్వం జాప్యం
- -వెల్లువెత్తుతున్న ప్రజల ఆగ్రహం



# అయోమయం.. అగమ్యగోచరం

**బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో వింత విడ్డూరం**



2 లో..

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తీరు అయోమయంగా తయారైంది. సామాన్యుడు వైద్య చికిత్స చేయించుకోవడానికి రావాలంటే జంకుతున్న పరిస్థితి నెలకొంది. అనారోగ్యానికి గురైన వ్యక్తి ఓపికను కూడగట్టుకుని ముక్కి మూలిగి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే సరికి వైద్యులు ఉంటారో .. ఉండరో అన్న సందేహం వెంటాడుతుంది. ఎన్ని సార్లు ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులకు, ప్రభుత్వ అధికారులకు మొర పెట్టుకున్నా వారి బాధను వినే నాధుడే లేరంటూ ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ లక్ష్యాలలో అతి కీలకమైన వైద్య రంగానికే ఇటువంటి దుస్థితి దాపురిస్తే మిగతావి ఎలా చక్కబెడతారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆగ్రహానికి గురైన




## పుచ్చలపల్లి ఆశయ సాధన కోసం సిద్ధంగా ఉండండి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి**

తల్లాడ, మే 19, ప్రభాతవార్త
చిన్నతనం నుండే పుచ్చలపల్లి సుందరయ్య దళితులతో స్నేహభావంగా ఉంటూ వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డారని ప్రజా సమస్యల పరిష్కారం ...

14లో...

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం మే 19 ప్రభాతవార్త:
2024,25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల



16వ పేజీలో...

## నకిలీ విత్తనాలు, ఎరువులపై నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

దుకాణాలను తనిఖీ చేయడం సర్వసాధారణం. విత్తనాలను అమ్మే దుకాణాలను సైతం సందర్శించి తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు అమ్మకుండా అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో ఎరువులు, విత్తనాలపై సమీక్ష సమావేశం హైదరాబాదులో నిర్వహించి పలు సూచనలు చేశారు. నకిలీ ఎరువులు విత్తనాలు విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు ఎరువులపై నిఘా పెట్టారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి దాడులు నిర్వహించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేయనున్నారు. పక్క రాష్ట్రాల నుండి తెలంగాణలోకి నకిలీ విత్తనాలు ఎరువులు రాకుండా ఉండేందుకు నియంత్రణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి అన్ని కంపెనీల విత్తనాలు ఎరువులు సరిపడా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొరత లేకుండా రైతుల నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఇక రైతులతో, ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో అవగాహన కల్పించనున్నారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ప్యాకెట్లు తప్ప విడి విత్తనాలు కొనవద్దని విత్తనాలను కొనుగోలు చేసుకున్నప్పుడు దుకాణదారుల నుండి రసీదులు తప్పకుండా తీసుకోవాలని పంట సమయం ముగిసేంతవరకు ఖాళీ ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని ఈ సమావేశాల్లో రైతులకు అధికారులు సూచించనున్నారు. రైతు వేదికలలో సమావేశాలు రైతులతో ఏర్పాటుచేసి వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విషయంలో తగిన సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. కల్తీ విత్తనాలను ఎవరు అమ్ముతున్నారు, ఎక్కడ నిల్వలు ఉన్నాయి తదితర వివరాలను అధికారులు సేకరించి సమాచారాన్ని తెలుసుకొని దాడులు జరిపి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించడంతో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా ఈ వానాకాలం ఎన్ని నిధులు అవసరము అధికారులు నివేదికలను తయారు చేస్తున్నారు. ఎంతమంది రైతులకు అర్హత ఉంది, ఎన్ని నిధులు కేటాయించాలి తదితర వివరాల సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. పంటల బీమా పథకం కూడా సక్రమంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో ఉక్కు పాదం మోపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇక టాస్క్ ఫోర్స్ కమిటీలు దాడులు చేయనున్నారు. సమగ్ర సమాచారాన్ని తెలుసుకొని అందుకు అనుగుణంగా వ్యవహరించనున్నారు. ఎరువుల , విత్తనాలు అమ్మే దుకాణాలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కూడా ఉన్నాయి. లైసెన్సు కలిగిన దుకాణాలలో మాత్రమే వీటిని అమ్మాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ అధికారుల అనుమతితో అమ్మాలి. నిబంధనలను అతిక్రమించి అమ్మితే చర్యలు చట్టపరంగా తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలు వెనకాడవు. ఇది ఇలా ఉండగా వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభంలో భాగంగా వలుచోట్ల రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారు. ముందుగా జీలుగు విత్తనాలు వ్యవసాయ భూముల్లో చల్లుతారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జీలుగు విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు కేటాయించారు. రైతులకు పంపిణీ చేయాల్సి ఉంది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ముందుగా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. జీలుగు విత్తనాలను ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్నారు. జనుములను ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా తో పాటు తెలంగాణలోని సిద్దిపేట నుంచి తెప్పించారు. పెల్లి పెసరలు ఎక్కువగా సిద్దిపేట నుంచి తెప్పిస్తుంటారు. విత్తనాభివృద్ధి సంస్థ ఈ విత్తనాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేయనున్నారు. పచ్చి రొట్టె విత్తనాలను 50 శాతం రాయితీ పై సరఫరా చేస్తారు. రైతులు విపరీతంగా యూరియా వాడుతుండడంతో వినియోగం తగ్గించేందుకు గాను ప్రభుత్వము రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలను అందజేస్తుంది. ఎకరంలో పది నుంచి 15 కేజీలు చల్లాల్సి ఉంటుంది. నెల రోజుల వ్యవధిలో ఏపుగా ఎదుగుతుంది. పూత దశకు రాగానే రైతులు పొలంలో కలియ దున్నుతారు. అనంతరము పొస్పేతను చల్లితే మొక్కలు పూర్తిగా కూలిపోయి ఎకరాకు 10 క్వింటాళ్ల పచ్చి రొట్టె తయారవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. ధరలను నిర్ణయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదునులోనే విత్తనాలను సరఫరా చేసి సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## అయోమయం అగమ్యగోచరం

(మొదటి పేజీ తరువాయి..)

పలువురు అధికార పార్టీ నాయకులు సైతం అటుగా వెళ్ళినప్పుడు ఒక్కసారి ఖాళీగా ఉన్న వైద్యుని కుర్చీ చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అతిపెద్ద మండలమైన బూర్గంపహాడ్కు సరైన ఆసుపత్రి సౌలభ్యం లేదంటే అతిశయోక్తి కలుగకమానదు.

**-బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో వింత విడ్డూరం**

బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐదుగురు వైద్యులు ఉన్నా అందరూ డిప్యూటేషన్, కాంట్రాక్ట్ బేసిక్ వారే ఉండడం గమనార్హం. వారు సైతం వచ్చే వినికిడి, వెళ్ళే శబ్దం రాకుండా ఏ సమయానికి వస్తారు ... ఏ సమయానికి వెళ్తారో అన్నది స్పష్టత లేదు. మధ్యాహ్నం అయిందంటే వైద్యుల కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తుంటాయి. ఇక అత్యవసరంగా చికిత్స చేయాల్సిన రోగులకు నర్సులే పెద్ద డాక్టర్ సారూ అవతారమెత్తి పరిధి దాటి చికిత్స చేస్తుంటారని పలు ఆరోపణలు సైతం ఉన్నాయి. వాస్తవానికి డీసీహెచ్ఎస్ వైద్యశాలగా అప్గ్రేడ్ అయిన ఇప్పటి వరకు రెగ్యులర్ వైద్యులను ప్రభుత్వం నియమించకపోవడం శోచనీయం. ఇటీవల ఈ వైద్యశాలను మండల పరిధిలోని వేపలగడ్డ సమీపంలో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంలో నిర్మించాలని కలెక్టర్ సైతం స్థల పరిశీలన చేశారు. ఈ లోగా స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజలకు లేని ఇబ్బందులు వైద్యులకు ఎందుకని, వరద ముంపు ఉంటే ప్రజలందరం మేమే ఉంటున్నాం కదా వైద్యశాలను ఇక్కడే ఉండాలని విన్నవించడంతో ఇక్కడే వైద్యశాలను నిర్మిస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ సమక్షంలో హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ మేరకు ప్రస్తుత ఆసుపత్రి ఆవరణలోనే అధికారులు స్థల పరిశీలన చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇన్చార్జిలు వైద్యశాలకు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించడం పట్ల వైద్యశాల పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉంటుందని రోగులకు సకాలంలో అందుబాటులో ఉండట్లేదని రెగ్యులర్ వైద్యులను నియమించి వారికి అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగించాలని ప్రజాసంఘాలు రాజకీయవేత్తలు పలు పార్టీల నాయకులు కోరుతున్నారు.

ఒక రెగ్యులర్ వైద్యురాలు జూలూరుపాడు మండలంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ డిప్యూటేషన్ పై మండల కేంద్రంలోని వైద్యశాలలో రెగ్యులర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ఓ కాంట్రాక్టు వైద్యులు రెగ్యులర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

మొత్తం ఐదుగురు ఉన్న ఈ వైద్యశాలలో కేవలం ఇద్దరూ మధ్యాహ్నం వరకు అందుబాటులో ఉంటూ వస్తున్నారు. మిగతావారు సమయపాలన పాటించట్లేదని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై ప్రభాత వార్త ... గత వారం రోజుల వ్యవధిలో నాలుగు రోజులు ఉదయం పూట వెళితే ఇద్దరు వైద్యులు మాత్రమే అందుబాటులో ఉన్నారు. మధ్యాహ్నం తర్వాత వారు కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అలాగే సూపరిండెంట్ గా వ్యవహరిస్తున్న అధికారి ఏ రోజు సమయానికి వైద్యశాలకు రాలేదని గుర్తించాం.

ఇదే విషయంపై సూపరిండెడెంట్ ముక్కంటేశ్వరరావు ప్రభాతవార్త వివరణ కోరగా అడ్మినిస్ట్రేటివ్ పనులు ఉన్నప్పుడు మాత్రమే హాజరవుతానని మిగతా సమయంలో రానని సమాధానం ఇవ్వడం ఒకింతం ఆశ్చర్యానికి గురి చేసింది.

మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీలలోని ప్రజలు ఈ వైద్యశాలలో ఏదో ఒక వ్యాధి భారిన పడి వైద్యం చేయించుకునేందుకు వస్తూనే ఉంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు నుంచి ఈ వైద్యశాలకు తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరు, ఉప్పేరు ,అల్లిగూడెం తదితర ప్రాంతాల నుండి అత్యవసర వైద్యం కోసం ఈ వైద్యశాలలోనే చికిత్స చేయించుకుంటూ వస్తున్నారు అదే క్రమంలోనూ ఇప్పటికీ ఆ ప్రాంతాల నుండి రోగులు వస్తూనే ఉన్నారు అయినను ఇక్కడ రెగ్యులర్ వైద్యులు నియమించకపోవడం 24 గంటలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక చేసేదేమీ లేక భద్రాచలం ఏరియా ఆసుపత్రి, పలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.

రెగ్యులర్ వైద్యులను నియమించడంలో ప్రభుత్వం వహిస్తున్న జాప్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తున్నారు.

**-సూపరింటెండెంట్ నిత్యం అందుబాటులో ఉంటారు ... షిఫ్ట్ల వారీగా వైద్యుల విధి నిర్వహణ**

**-డీసీహెచ్‌వో రవిబాబు వివరణ**

ఈ విషయమై ప్రభాతవార్త డీసీహెచ్‌వో రవిబాబును వివరణ కోరగా ... వైద్యులను డిప్యూటేషన్పై నియమించిన మాట వాస్తమేనని తెలియజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించామని, ఇటీవల జరిగిన రివ్యూ మీటింగ్లో జిల్లా కలెక్టర్ షిఫ్ట్ల వారీగా వైద్యులు తమ విధి నిర్వహణను నిర్వర్తించాలని ఆదేశించినట్లు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ త్వరలోనే విడుదల కానుందని తెలిపారు.



## ఖమ్మం నగరంలో తిరంగ ర్యాలీలో ఉద్రిక్తత

**ముస్లిం యువకులపై బీజేపీ దాడి**

**రెండు వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ**

**ముస్లింలను విదేశీ కుక్కలు అంటారా**

**టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దఆందోళన**

క్రైమ్ ఖమ్మం మే 19: ప్రభాతవార్త

ముస్లిం యువకులను విదేశీ కుక్కలు అంటారా... దొంగ నా కొడుకుల్లారా... ప్రశాంతంగా తిరంగా ర్యాలీ జరుగుతుంది, ఒక్కసారిగా ముస్లిం యువకులకు... బిజెపి నాయకుల పరస్పరం ఘర్షణ చోటు చేసుకుంది... వేరసి రెండు వర్గాల మధ్య భాహి భాయి యువకులపై దాడి జరిగిన సంఘటన సోమవారం రాత్రి ఖమ్మంనగరంలో దారి తీసినది, ఇల్లందు క్రాస్ రోడ్ జరుగుతున్న తిరంగా ర్యాలీ ముస్లిం యువకులు అడ్డుకున్నారు, దీంతో ఆగ్రహించి యువకులపై బీజేపీ నేతలు తిరగబడ్డారు, ఈ సందర్భంగా ముస్లిం యువకులను చితకబాది పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, అనంతరం భారీ గా ఫోటోలు చేస్తూ సరళ వచ్చిన మైనార్టీ నాయకులు బిజెపి నాయకులు యుద్ధ వాతావరణం పరస్పరం ఘర్షణ వద్ద రూ, తిరంగా ర్యాలీ ని అడ్డుకోవడం కోసం యువకులు ప్రయత్నించారు ఈ క్రమంలో బిజెపి నేతలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఇరువర్గాలు పోలీస్ స్టేషన్ ముందు బాహిబాహి దిగారు, కట్టలు తెలుసుకొని పోలీస్ స్టేషన్ ముట్టడించడానికి ప్రయత్నించటం నగరంలోని పోలీసులు పెద్ద ఎత్తున బలగాలతో అక్కడ చేరుకొని ఇరువర్గాలను చే దరగొట్టారు, జిల్లా పోలీస్ కమిషనర్ దత్తు ఆదేశాల మేరకు హుటాహుటిన టౌన్ ఏసిపి ఎస్పి రమణమూర్తి పర్యవేక్షణలో భారీ ఎత్తున పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకొని పరిస్థితి అదుపులో తీసుకొచ్చారు, పోలీస్ స్టేషన్లో ఇరువర్గాలను సముదాయించి అక్కడ నుంచి పంపించివేశారు, ఈ సందర్భంగా టూ టౌన్ పోలీస్ పోలీస్ స్టేషన్ వద్ద ఇన్స్పెక్టర్ బొమ్మర బాలకృష్ణ అదనపు బలగాలతో పరిస్థితులు చక్కదిద్దా రు, పోలీస్ స్టేషన్ చుట్టూ నగరంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు రదం భాను ప్రకాష్, జిల్లెల్ల మాల మోహన్ బాబు, తాటిపాముల కరుణాకర్ నగరంలోని పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది నీ భారీగా మోహరంపు చేశారు, ఇదిలా ఉండగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు,

## భక్తుల తాకిడితో కుంభమేళాను తలపిస్తున్న కాళేశ్వరం

కాళేశ్వరం, మే 19, ప్రభాతవార్త

భక్తుల తాకిడితో కుంభమేళ లాగా కాళేశ్వరం తలపిస్తుంది. సోమవారం ఉదయం నుండే పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటున్నారు. ఉదయం నుండే వేలాదిగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి తరలివస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులు తెల్లవారుజామునే చేరుకుంటున్నారు.కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోతోంది. ప్రధాన ఘాట్లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి. ఇది కుంభ మేళాను తలపించేలా ఉంది. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలించారు. ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి...

- విద్యుత్ తీగలబారిన పడి వారంలో ఇద్దరు మృతి...
- సిబ్బందినీ అప్రమత్తం చేసిన విద్యుత్ డిఈ...


మురళీధర్ రెడ్డి ఫైల్ ఫోటో



సత్తుపల్లి మే 19 ప్రభాతవార్త : విద్యుత్తు ప్రమాదాలబారిన పడివిలువైన మనసుల ప్రాణాలు, మూగజీవాల ప్రాణాలు సైతం మృత్యువాత గురవుతున్న సంఘటనలు సత్తుపల్లి మండలంలో పలు గ్రామాల్లో ఇటీవల జరుగుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉన్నప్పటికీ అకాల వర్షాలు గాలి దుమ్ములు ప్రభావం మూలంగా అప్పుడప్పుడు విద్యుత్తు వైర్లు గ్రామాల్లో పొలాల్లో తెగిపోవడం అవి చూసి చూడకుండా అటువైపుగా వెళ్లే మనుషులు గాని మూగజీవాల గాని ప్రమాదాలకు గురైన సంఘటనలు ఇటీవల కాలంలో వెలుగు చూస్తున్నాయి. సత్తుపల్లి మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన పైడిమర్ల మురళి దర్ రెడ్డి తనవ్యవసాయ పొలంలోకి సోమవారం ఉదయం మోటర్ సైకిల్ పై వెళుతుండగా 11 కెవి వైర్లు వేలాడుతూ ఉండటంతో అవి మురళీధర్ రెడ్డికి తగలడంతో మోటార్ సైకిల్, మురళి దర్ రెడ్డి సైతం అక్కడకక్కడే కాలిపోయి మృత్యువాత గురైన సంఘటన సోమవారంఉదయం జరిగింది. అటుగా వెళుతున్న గ్రామానికి చెందిన పుచ్చకాయల నర్సారెడ్డి విద్యుత్ తీగల తగిలి మోటార్ సైకిల్ మురళి దర్ రెడ్డి మంటలో కాలుతుండగా చుట్టుపక్కల వారిని పిలిచి మంటలో ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే ఆయన మృతి చెందారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. విద్యుత్ ప్రమాదాలకు మండలంలో వారం రోజుల్లోనే ఇద్దరు మృతి చెందటంతో ప్రజల్లో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన భూక్యా బేబీ పశువులు తోలుకొని పొలంలోకి వెళ్తుండగా 11 కె.వి విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ఆమెకు తగలటంతో అక్కడికక్కడే బేబీ మృతి చెందింది. ఇలా వరుస విద్యుత్ ప్రమాదాలకు గురై మృత్యువాత గురవుతున్న తీరు పట్ల ప్రజల్లో ఆందోళన నెలకొంది. మురళీధర్ రెడ్డి భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ జి ప్రతాపరెడ్డి కేసు నమోదు చేసి శవాన్ని ప్రభుత్వాసుపత్రికి పంచనామా నిమిత్తం పంపించి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు. విద్యుత్ సిబ్బందిని అప్రమత్తం చేశాం డి ఈ... మండలంలో పలు ప్రాంతాల్లో పొలాల్లో విద్యుత్తు వైర్లు వేలాడుతూ అటుగా వెళ్లిన మనుషులు గాని, పశువులు గాని విద్యుత్తు ప్రమాదాలకు గురై సంఘటన లో ప్రభాతవార్త సత్తుపల్లి విద్యుత్ శాఖ డీఈ రాములు దృష్టికి సోమవారం తీసుకెళ్లగా తాము కిందిస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి భవిష్యత్తులో ఎలాంటి సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆదివారం రాత్రి గాలి దుమ్ములతోపాటు వర్షం రావడంతో విద్యుత్ వైర్లు కిందికి వేలాడటం వల్ల సిబ్బంది సైతం సకాలంలో ఆ ప్రాంతాల్ని గుర్తించ పోవటం అనుకోకుండా కొత్తూరు ప్రాంతంలో ప్రమాదం జరిగిందని, సిబ్బందిని అప్రమత్తం చేసి పొలాల్లో గాని గ్రామాల్లో గాని ఎక్కడ విద్యుత్ వైర్లు వేలాడుతున్న గాని వాటిని వెంటనే సరి చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే రైతులు గాని ప్రజలు గాని గాలి దుమ్ములు వర్షాలు వచ్చినప్పుడు గానీ ఎవరో కూడా విద్యుత్ వైర్లు ముట్టుకోవటం గానీ చేయొద్దని అనుమానం ఉన్న ప్రాంతాల్లో మా సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా డి ఈ రాములు రైతులను పత్రికల ద్వారా కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు ఒకరు మృతి

- మరొకరిని ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు

ఇల్లందు, అర్బన్, మే 19, ప్రభాతవార్త:



మండలంలోని రేపల్లెవాడ పంచాయతీ కట్టుగూడెం గ్రామంలో పిడుగుపాటుకు పరిటాల పుల్లయ్య (45) అక్కడికక్కడే మృతిచెందగా, పరిటాల వెంకన్నను ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన ఘటన సోమవారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రేపల్లెవాడ పంచాయతీ కట్టుగూడెం గ్రామంలో పరిటాల పుల్లయ్య, పరిటాల వెంకన్న లకు చెందిన 5 ఎకరాల వ్యవసాయ భూమిలో బావి త్రవ్వించే క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడడంతో పరిటాల పుల్లయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు పరిటాల వెంకన్నను చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## పిడుగుపాటుకు గురై భార్య భర్తలకు తీవ్ర గాయాలు

- మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు
- 17 శాల్తీలు జీవాలు మృతి

కారేపల్లి మే 19 ప్రభాతవార్త :



సింగరేణి మండలం పాటిమీదిగుంపు గ్రామంలో సోమవారం సాయంకాలం ఈదురు గాలులు పిడుగుపాటు గురి కావడంతో గొర్రెల కాస్తున్న దంపతులైన మధ్యల లక్ష్మయ్య మధ్యల లక్ష్మి లకు తీవ్ర గాయాలు కాగా 17 జీవాలు మృతి చెందాయి. గాయాల పాలైన ఇరువురిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .. బాజుమల్లాయిగూడెం గ్రామానికి చెందిన మధ్యల లక్ష్మయ్య మద్దెల లక్ష్మి ఇరువురు తమ గొర్రెలు, మేకలను పాటిమీదిగుంపు సమీపంలో మేపటానికి వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావటంతో జీవాలు చెట్టు క్రిందకు చేరాయి. కాగా చెట్టు సమీపంలో పిడుగు పడటంతో చెట్టుక్రింద ఉన్న 17 మేకలు, 4 గొర్రెలు, ఒక కుక్క మృతి చెందాయి. గొర్రెల కాపరులైన మద్దిల లక్ష్మయ్య మద్దెల లక్ష్మి స్పృహ తప్పి పడిపోయారు. అయితే చుట్టుపక్కల వారు గమనించి గ్రామస్తులకు కబురు చేయగా వారు దంపతులిద్దరిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పిడుగు పాటుతో సుమారు రూ.2లక్షల జీవాలు మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



## ఫెర్టిలైజర్ షాప్‌లో అగ్నిప్రమాదం

- రూ.3 కోట్లకు పైగా నష్టం
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నిర్ధారించిన విద్యుత్ అధికారులు
- షాప్‌ను పరిశీలించిన డి.ఎస్.పి, సీఐ




ఇల్లెందు అర్బన్, మే 19, ప్రభాతవార్త: ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్ సమీపంలో గల శ్రీ ఆదిత్య సాయి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ లో గత రాత్రి అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మోతిలాల్ హాస్పిటల్ ప్రక్కన ఉన్న ఈ షాప్‌లో రాత్రి సుమారు 12 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. ఈ షాప్ స్థానిక ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావుది కాగా. ప్రమాద సమయంలో దాదాపు రూ.2.70 కోట్ల విలువైన ఫెర్టిలైజర్లు, పెస్టిసైడ్స్ షాప్‌లో ఉన్నట్లు యజమాని పేర్కొన్నారు. మంటల్లో సుమారు 85 సరుకు పూర్తిగా దగ్ధమైంది. మిగిలిన 1015 సరుకు కూడా ప్రాంగణం తక్కువగా ఉండటంతో వెనుకభాగంలో నిల్వచేసిన సరుకు సైతం దగ్ధమైనట్లు బాధితుడూ వాపోయాడు. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిన స్పందించి మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే భారీగా అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో సర్వం మొత్తం ఖాళీ అయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఇల్లందు డీఎస్పీ చంద్రబాను,సిఐ సత్యనారాయణ తన బృందంతో దుకాణంను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా షార్ట్ సర్క్యూట్ జరిగినట్లుగా ధ్రువీకరించారు. దుర్గిన అగ్ని ప్రమాదంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని బాధితులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు వేడుకున్నారు. వరుసగా వచ్చిన ఈ ఘోర అగ్నిప్రమాదం స్థానిక వ్యాపార వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

## విద్యుత్ ఘాతుకానికి గురై మూడు పశువులు మృతి

- ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు విన్నపం



చంద్రుగొండ ప్రభాతవార్త : చంద్రుగొండ మండలం సత్యనారాయణపురం రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ ఘాతుకానికి గురై మూడు పశువులు మృత్యువాత పడ్డ విషయం సోమవారం వెలుగుచూసింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గానుగపాడు గ్రామానికి చెందిన యస్సం వెంకన్నకు చెందిన రెండు పాడి గేదెలు, సత్యనారాయణపురం గ్రామానికి చెందిన భాగ్యరాజుకు చెందిన ఎద్దు మేతకు వెళ్లాయి. విద్యుత్ వైర్లు తెగిపడి ఉండటంతో మేతమేస్తు తెగిపడి ఉన్న వైర్లను తాకడంతో పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఒక్కొక్క పశు విలువ రూ లక్ష రూపాయలు చొప్పున 3 లక్షల రూపాయలు ఉంటాయని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు గ్రామస్తులు వేడుకున్నారు. ఇదే విషయంపై విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు వివరణ కోరగా... గానుగపాడు, సత్యనారాయణపురం, గ్రామాల మధ్య పిడుగుపాటుకు ఇన్సులేటర్లు పేలిపోయాయన్నారు. దాంతో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయన్నారు. ఈ ప్రమాదం వల్ల మూడు పశువులు మృతి చెందాయని ప్రభుత్వం తరపున ఒక్కొక్క పశువుకి రూ 40 వేల చొప్పున పరిహారం వస్తుందన్నారు. అలాగే పశువుల యజమానులు లేకుండా పశువులను ఒంటరిగా వదలరాదన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా..

లక్ష్మీదేవిపల్లి, మే 19 ప్రభాతవార్త:





కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండలం గొల్లగూడెం కి చెందిన టిల్లు ( 17 ) సంవత్సరాల బాలుడు వేసవి సెలవలు అవటం తో అశోక్ నగర్ మామిడి తోట పక్కన ఉన్న ముర్రేడువాగు లో ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం బాలుడి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గిరిజన మ్యూజియంకు ప్రజల ఆదరణ లభించడం హర్షణీయం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతిక సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ట్రైబల్ మ్యూజియంలో పాతతరం అన్ని వస్తువులను సేకరించి మ్యూజియమును ప్రారంభించడం జరిగిందని, సందర్శకుల నుండి మంచి స్పందన,ఆదరణ రావడం సంతోషంగా ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఆదివారం రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దంపతులు మరియు యూనిట్ అధికారులు, సందర్శకుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మ్యూజియం సందర్శనకు వచ్చిన చిన్నపిల్లలు మరియు పెద్దల యొక్క మ్యూజియంలో పొందుపరిచిన గిరిజన కల్చర్ యొక్క కళాఖండాలను వారి మనసులోని మనోభావాలను అడిగి తెలుసుకున్న, అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల యొక్క జీవన విధానాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు రాబోయే తరాలకు గుర్తు చేసే విధంగా ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేసి గత నెల ఏడో తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులు మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కడ ఇటువంటి మ్యూజియంలు లేవని, పిల్లలనుంచి మొదలుకొని పెద్దల వరకు ఆటవిడుపుగా, ఆహ్లాదకరంగా ఉండడానికి పిల్లలకు క్రీడ పరికరాలు, యువకులకు బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్, వయసు పైబడిన వారికి జిమ్ పరికరాలతో పాటు



మ్యూజియంలో పాత తరం గిరిజనులు వాడిన పరికరాలు పాత ఇండ్లు, వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయం చేసే పద్ధతి, గిరిజనుల పూజా విధానాలకు సంబంధించిన అన్ని కళాకృతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు మ్యూజియం సందర్శనకు పర్యాటకులు, దేవస్థానమునకు వచ్చే భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పిల్లలతో కలుపుకొని వెయ్యి మందికి పైగానే సందర్శిస్తున్నారని, సందర్శకుల ఉత్సాహాన్ని వారి యొక్క అభిమానాన్ని గిరిజనుల కల్చర్ల పట్ల చూపుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని, ఈ యొక్క మ్యూజియమును మరింత అభివృద్ధి చేయడానికి 15 రోజులలో ప్రత్యేకంగా కల్చరల్ ప్రోగ్రాములు, మ్యాజిక్ షోలు, మిమిక్రీ ప్రోగ్రాములు, ఆట,పాటల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, గిరిజన మ్యూజియంలోని పాత తరం కళాఖండాలు తిలకించడమే కాక ఎటువంటి కల్తీ లేని గిరిజన వంటకాలు తయారు చేసి సందర్శకులకు సరసమైన ధరలకు అందించడానికి ఐదు ప్రత్యేకమైన గిరిజన స్టాల్స్ ఏర్పాటు చేశామని, పర్యాటకులు సందర్శకులు ఆ గిరిజన వంటకాలు కూడా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఆస్వాదిస్తున్నారని, ఈ మ్యూజియం ఏర్పాటు చేసినందుకు ఒక ఐదు ఆదివాసి గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించామని సంతృప్తి మాకు కలిగిందని, జిల్లాలోని ప్రజలు మరలా మరలా వచ్చి ఈ మ్యూజియంను కనులారా తిలకించి, మ్యూజియం మరింత అభివృద్ధికి ఆదరణ ఇస్తున్న ప్రజలకు అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా మరి ఒకసారి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ను పర్యాటకుల సమక్షంలో ఐటీడీఏ యూనిట్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ భాస్కరన్, మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ సిబ్బంది రాందాస్, మాధవి, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ఐటీడీఏ సిబ్బంది మరియు మ్యూజియం తిలకించడానికి వచ్చిన పర్యాటకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు బాధితుల ఇంటి స్థలం లేని పేదల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా సదస్సులో వక్తల డిమాండ్**

**బూర్గంపహాడ్/ సారపాక, మే20 ప్రభాతవార్త:**

తెలంగాణ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో సారపాకలో కామ్రేడ్ డి పున్నం చంద్ అధ్యక్షతన సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముందుగా సారపాక ఆర్చి నుండి పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సదస్సుకు ముఖ్య వక్తలుగా సిపిఐఎంఎల్ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్, టిఎస్డిఎఫ్ నాయకులు, రిటైర్డ్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, కామ్రేడ్ ప్రసాద్ ఏ ఐ కే ఎం కే ఎస్ నాయకులు హాజరై ప్రసంగించారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన ఆదివాసీల సాగుదారులైన రైతు వ్యవసాయదారుల వ్యధలు తీరటం లేదు. రైతుల ఆత్మహత్యలు, అనాధరణీయ మరణాలు, వలస బాట తప్పడం లేదు. రైతుల వ్యధలు ఎడతెగకుండా తాగుతూనే ఉన్నాయి. ఇది వ్యవసాయ రంగపు నేటి పరిస్థితి. అడవి పైన, అటవీ ఫలసాయాలపైన ఆదివాసీల హక్కును గుర్తించాలి, పోడు సాగుదారులకు పోడు హక్కును గుర్తించి ఆమోదించాలి, పోడు సాగుదారులందరకు భూ హక్కును గుర్తించి, ఆ



హక్కుపై ఆధారపడి పట్టాల సదుపాయాన్ని, పట్టాను ఆధారం చేసుకుని వ్యవసాయ రుణాలను, ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని పాలకులను డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతాలలో అక్కడి ఆదివాసి ప్రజల ఆమోదం లేకుండా రాష్ట్ర పాలకులు ఎలాంటి పథకాలు చేపట్టి అమలు చేయడానికి వీలు లేదనేది రాజ్యాంగ చట్టం నిబంధన. అలాగే1/70చట్టం, పేసా చట్టం, 2006 అటవీ హక్కు చట్టం అనేది ఆదివాసీలైన సాగుదారులకు భూ హక్కును, సాగు హక్కును, నివాసహక్కును కలిగించుతున్నాయి. భద్రతను ఇస్తున్నాయి. ఈ చట్టాలను పట్టించుకోకుండా ఖాతర్ చేయకుండా ఆదివాసీలను అడవి నుండి, భూమి పైనుండి గెంటి వేయడానికిపాలకులు, వాళ్ళ యంత్రాంగపు విభాగాల ఆలోచనలు, ప్రయత్నాలు సాగుతున్నాయి. పాలకుల ఈ ప్రయత్నాలను ఆదివాసీలు ప్రజాస్వామికవాదులు ఒప్పుకోరని, అడవి హక్కు కొరకు నిలబడతారని అన్నారు. ఈ గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక గ్రామాలు ముప్పుకు గురవుతున్నప్పటికీ పాలకులు శాశ్వత పరిష్కారం చూపించకుండా కంటితుడుపు చర్యలు చేపడుతూ ఉన్నదే తప్ప నిర్వాసితులకు చెల్లించాల్సిన పరికరాలు చెల్లించడం లేదన్నారు. పేదలకు కనీసం గూడు లేని పరిస్థితి, నీడలేని ఈ సదస్సులో తెలంగాణ రైతు కూలి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా కామ్రేడ్ బండ్ల వెంకటేశ్వర్లు, డి పున్నం చంద్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పేర్ల పైడి, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొర్ర ఆనంద్, కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, ఊకె సుశీల, సోంది గోపమ్మ, కంపెర్ల సూర్యం, పొనగంటి వెంకన్న, తోలెం మమత, డి పూజిత, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ అభివృద్ధి కి పాటుపడతా..

**టిడిపి మండల అధ్యక్షులు ఏడారి సత్యనారాయణ**

**చర్ల, మే 19,( ప్రభాతవార్త ) :**

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని టిడిపి మండల అధ్యక్షుడు ఎడారి సత్యనారాయణ అన్నారు.సోమవారం చర్ల లో పార్టీ సమావేశం వట్టం నారాయణ దొర కొడాలి శ్రీనివాస్ కొత్తపల్లి ఆంజనేయులు నేతృత్వంలో జరిగింది.ఈ సందర్భంగా పార్టీ మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మండల అధ్యక్షులుగా ఏడరి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న కాలంలో తెలంగాణలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతుందని ప్రజల చూపు ఎన్డీఏ కుటుమివైపు చూస్తున్నారని అన్నారు. ప్రజల్లోకి పార్టీ కి తీసుకువెళ్ళి తెలంగాణలో పూర్వవైభవం దిశగా పార్టీని ముందుకు నడపాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండబాబు ఎడ్ల సత్తిబాబు చిన్నబాబు గుడవర్తి వెంకటనారాయణ, గోపాలం, బాసిబోయిన నాగేశ్వరరావు, ముఖ్య నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.




# గోదావరి నది వద్ద పటిష్ట భద్రత చర్యలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి ఈ నెల 22న హనుమాన్ జయంతి నిపురస్కరించుకుని అనేక మంది ఆంజనేయస్వామి వారి మాలధారులు, భక్తులు రానున్న నేపథ్యంలో గోదావరి వద్ద స్నానమాచరిస్తున్న సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఐరన్ మెస్‌లను అంద జేయగా, పంచాయతీ, దేవస్థానం యంత్రాంగం ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళచే గోదావరి లోతును అంచనా వేసి ప్రమాదకర స్థాయికు భక్తులు వెళ్ళకుండా ఐరన్ మెస్‌లను అమర్చారు. ఈ సందర్భంగా పలువురు రామభక్తులు హర్షం వ్యక్తం చేశారు.



# మరలా టీడీపీ మండల అధ్యక్షుడిగా కొమరం దామోదర్‌రావు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రం లో తెలుగు దేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా దుమ్ము గూడెం మండల మహానాడు సమావేశం నడికూడిలోని వీ. వీ. ఆర్. ఫంక్షన్ హాలులో కొమరం దామోదర రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు వట్టం నారాయణ, ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి వాసిరెడ్డి చలపతిరావుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మరలా కొమరం దామోదర రావు మండల అధ్యక్షులుగా, కోయిలమూడి సాగర్ ప్రధాన కార్యదర్శి గా, ఉపాధ్యక్షులుగా కెల్లావేణు గోపాల్, ముళ్ళపూడి ప్రసాద్,నిర్వాహక కార్యదర్శులుగా నల్లూరి వీర్రాజు, కల్లూరి ప్రసాద్, అన్నె గోపాలకృష్ణ, కార్యదర్శులు సోంది వీరాస్వామి, ఎల్లోజు, మర్మం గోపాల్, కోశాధికారిపాతూరి ప్రసాద్ (సత్తిబాబు ), ఊటుకూరి గోపయ్య,కుంజా నవీన్, కల్లూరి జానకమ్మలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పలు తీర్మానాలను ఆమోదించింది. నూతన ఒరవడితో ముందుకెళ్ళి పార్టీ ప్రతిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రమాణస్వీకారం చేశారు.

# భద్రాచలం పట్టణంలో తిరంగ ర్యాలీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భారత పరాక్రమానికి ప్రతీక “ఆపరేషన్ సిందూర్” వీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనస చేసుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సోమవారం సాయంత్రం తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివర్ణ పతాకాలను చేతబూని తిరంగా యాత్ర నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయం నుంచి ప్రారంభమై అంబేత్కర్ సెంటర్ మీదుగా కాలేజ్ గ్రౌండ్ వరకు తిరంగా యాత్ర సాగింది. అన్ని వర్గాల ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మనం సైతం దేశం కోసం , భారత భద్రత బలగాల వెంటే మనం, భారత్ ఉగ్రవాదాన్ని ఓడిస్తుంది భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, మే 19 ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

## - గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు....

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో నివసిస్తున్న తోట భార్గవి గ్ర వేణుగోపాల్ తమకు సర్వేనెంబర్ 114/4/3/2 నందు 0.38 గుంటల పొలం తన తల్లి గారి నుండి సంక్రమించినదని, సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం కూడా ఉన్నదని, అయినప్పటికీ తన యొక్క సోదరులు పొలం సాగు చేసుకునేకుండా అడ్డుపడుతున్నారని కావున తగున చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం శంద్రుగొండ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. పినపాక మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చోప్పాలా మరియు నర్సాపురం గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని కావున చోప్పాల నుండి నరసాపురం వరకు మరియు నరసాపురం నుండి ఎస్సీ కాలనీ పెద్దవాగు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీరాజ్ ఈ ఈ కి ఎండార్స్ చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన నోముల లక్ష్మి గ్ర బుచ్చయ్య మాది నిరుపేద కుటుంబమని 2024 సంవత్సరంలో సంభవించిన గోదావరి భారీ వరదల కారణంగా మా ఇంటి నిర్మాణం పూర్తిగా కొట్టుకపోయినదని ప్రభుత్వం వారు నష్టపరిహారం కూడా అందించినారని అప్పటినుండి తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నామని



మళ్లీ వరదలు వచ్చినప్పుడు ఆ గుడిసె కూడా పూర్తిగా కొట్టుకుపోయి నిరాశ్రయులైనమని మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తు ని పరిశీలించి తగు చర్యల నిమిత్తం అశ్వాపురం ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం బోరింగ్ తండా గ్రామంలో నివసిస్తున్న నునావత్ జగన్ మోహన్ దాస్ ఖ/న హరి సింగ్ తాను కిరాణా షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నానని, రోడ్డు విస్తరణలో భాగంగా తన యొక్క కిరాణా దుకాణం పూర్తిగా కోల్పోతున్నానని, తన జీవన ఆధారం కోల్పోతున్నానని కావున తనకు తగిన న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం అదనపు కలెక్టర్ కు ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీకి చెందిన జివాజి రమాదేవి గత 20 సంవత్సరాలుగా మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో నివసిస్తున్నానని తనకు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని మూడు సెంట్లు కొంత ఖాళీ స్థలం ఉన్నదని ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు పెట్టుకున్నప్పుడు రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు అర్హుల జాబితాలో నా పేరు ఉందని కానీ మూడో విడతలో ఇల్లు మంజూరు చేస్తామని అంటున్నారని ఎంక్వయిరీ చేసి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం బూర్గంపాడు ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యా చందన,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడు హరి కుమారుడు సోమశేఖర్ మృతిపై విచారణ జరపాలి

## - సోమశేఖర్ మృతిపట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా సంతాపం

కొత్తగూడెం, మే 19 ప్రభాతవార్త :

కొత్తగూడెం మున్సిపల్ శాఖలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మేడి హరి కుమారుడు మేడి సోమశేఖర్ (15) అనుమానాస్పద మృతిపై న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంబంధిత పోలీస్ శాఖా అధికారులను కోరారు. సోమశేఖర్ మృతదేహాన్ని సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో సందర్శించి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సోమశేఖర్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం



అవుతున్నాయని, ఈ అనుమానాలను నివృత్తి చేయాలనీ, న్యాయ విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలనీ కోరారు. తల్లిదండ్రులకు కడుపుకోత తీర్చలేనిదని, తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, బత్తుల నాగరాజు,నవీన్, సుధాకర్ తదితరులు వున్నారు.

# న్యాయశాఖ ఉద్యోగి మృతికి సంతాపం

కొత్తగూడెం లీగల్ , మే 19 ప్రభాతవార్త:

కొత్తగూడెం న్యాయస్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రుక్మిణి గారు ఆదివారం నాడు అకాల మరణం పొందాలని, ఆమె మృతికి సంతాపంగా సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘ ఆధ్వర్యంలో, జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ గారు మాట్లాడుతూ –"రుక్మిణి ప్రారంభం నుంచి ఎంతో సౌమ్యంగా, మర్యాదగా ఉండేవారు. ఎవరినీ బాధ పెట్టకుండా, క్రమశిక్షణతో తన పనిని నిబద్ధతతో చేసుకునేవారు. వారి కుటుంబంతో నాకు మంచి పరిచయం ఉంది. ఆమె మృతి వారి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనస్ఫూర్తిగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారం కార్యదర్శి ఎం. రాజేందర్, స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు,



బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ బార్ తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అలాగే బార్ ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, న్యాయశాఖ ఉద్యోగులు రామి శెట్టి రమేష్, లగడపాటి సురేష్, నిమ్మల మల్లికార్జున, దీకొండ రవికుమార్, కోర్టు సిబ్బంది నరేష్, ప్రమీల, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు. అంతిమంగా, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సభలోని ప్రతి ఒక్కరు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# సూపర్ బజార్ ఏండిగా భాధ్యతలు చేపట్టిన ఏజేఎం మురళీధర్ రావు

కొత్తగూడెం మే 19 ప్రభాతవార్త:

ఈఈ సెల్ ఇంచార్జ్ గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఏజేఎం మురళీధర్ రావు గారికి సంస్థ అదనపు బాధ్యతగా ఎండి సూపర్ బజార్ గా



నియమిస్తూ ఉత్తర్వులను జారీచేసినది. ఈ నేపథ్యం లో సోమవారం నాడు ఎండి సూపర్ బజార్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సిఎంఓఏఐ ప్రతినిధులు, అధికారులు ఏజేఎం మురళీధర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

ములకలపల్లి మే 19 ప్రభాతవార్త:



ఉద్యమమే ఊపిరిగా జీవించిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ ను సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు నిమ్మల మధు మాట్లాడుతూ...పుచ్చలపల్లి సుందరయ్య అనేక భూ పోరాటాలు చేసి భూస్వాముల దగ్గర ఉన్న భూములను పేద ప్రజలకు పంచిపెట్టారన్నారు. నేటి తరం యువత పుచ్చలపల్లి సుందరయ్య ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొన్ని వేల ఎకరాలు సాగుకు అనువైన భూములు బీడు భూములుగా ఉన్నాయని ఈ భూములకు సీతారామ ప్రాజెక్టు నీళ్ల చెరువులకు,ప్రాజెక్టులకు మళ్లించి మండల రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వుకంటి రవికుమార్,గోపగాని లక్ష్మీ నరసయ్య, కుంజా రాం మూర్తి,బైరు ప్రసాద్,చెడే పద్మవతి,గడ్డం వెంకటేశ్వర్లు,తేజవత్ జగ్గ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

రుద్రంపూర్, మే 19 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) బి. రోహిత్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు రెస్క్యూ ఆపరేషన్ కి సంబంధించిన ఎక్విప్మెంట్ (పరికరాలు) గురించి మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ అనంత రామయ్య గారిని అడిగి తెలుసుకున్నారు అలాగే సింగరేణి నందు మరియు ఇతర ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేసిన సమయంలో ఏ ఏ జాగ్రత్తలు తీసుకుంటారో, రెస్క్యూ ఆపరేషన్ కి వెళ్ళే వారు ఎటువంటి రక్షణ పాటిస్తారో క్లుప్తంగా వివరించారు. ఇంతకు ముందు జరిగిన సంఘటనలు గురించి వాటిని చాకచక్యంగా చేపట్టిన పనుల గురించి తెలుసుకొని బ్రి రోహిత్ రాజ్ గారు రెస్క్యూ టీమ్ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు డి.ఎస్.పి రహమాన్, సిఐ రమేష్ కుమార్, ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ అనంత రామయ్య, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు.అభిలాష్ , మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం అవ్వాలి

- సిపిఐ శతవసంతాల వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి
- స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో పాల్వంచ మండలాన్ని మరింత అభివృద్ధి పరుచుకుందాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా

పాల్వంచ, మే 19 ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ ముఖ్యకార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు రచించి ఎన్నికలకు సంసిద్ధం కావాలని, పార్టీని మరింత విస్తరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. క్షేతరంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే




సీపీఐ కి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని తెలిపారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాల శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. నిమ్మల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా. సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పు శెట్టి రాహుల్ నాయకులు ఇట్టి వెంకట్రావు కొంగర అప్పారావు వేములపల్లి శ్రీనివాసరావు ఆవుల సతీష్ వర్మ అజీత్ బానోత్ రంజిత్ ఉండ్రాతి రవి మన్యం వెంకన్న ఇరుకులపాటి సుధాకర్ జక్కుల లింగేశ్వర్ ఎర్రగడ్డ ప్రభాకర్ చంపలపురి శ్రీనివాస్ సాయిలు శ్రీనివాస్ మేక రాంబాబు నెట్ల అమృత రావు ఎస్.కె కాసిం లాల్ సింగ్ బాలు ముగ్గేత్ వెంకట ముత్యం బాద్ చెన్నయ్య బానోత్ వినోద్ వజ్జా సత్యం వడ్లకొండ మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

- మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు

చంద్రుగొండ ప్రభాతవార్త :



పేదల పక్షపాతి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అని పోకలగూడెం ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు అన్నారు. సోమవారం పోకలగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మొదటి విడతగా మంజూరైన ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను, స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోకల గూడెం గ్రామపంచాయతీలో తొలి విడతలో 56 ఇందిరమ్మ ఇళ్లను శాసనసభ్యులు మంజూరు చేసి పేదల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. శాసనసభ్యులు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రెండు, మూడు, విడతల్లో లబ్ధిదారులందరికీ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోలూరి నాగేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాదె రామకృష్ణ (జి వి) నాయకులు ఇస్లావత్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం బొడ్రాయి ప్రతిష్టకు టిఎన్ఆర్ ట్రస్ట్ రూ.లక్ష విరాళం

ములకలపల్లి మే 19 ప్రభాతవార్త :



మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో శ్రీశ్రీ కోదండ రామాలయం మరియు బొడ్రాయి ప్రతిష్టకు తాండ్ర నారాయణరావు ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరటి ప్రసాద్ కోడుమూరు పుల్లారావు, డాక్టర్ గోపి,తాండ్ర. బుచ్చిబాబు,ఇనుగంటి. రాము,గోపాల్, పువ్వాలా లలితారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు టిఎన్ఆర్ ట్రస్ట్ వారికి మరియు ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రామ భక్తి కమిటీ సభ్యులు ఎర్ర గొర్ల రామారావు,బజ్జూరి కృష్ణ, గుంట్రూ సాయిరాం, మరీదు నాగు, బజ్జూరి ఈశ్వర్, పామర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివి

- సిపిఎం పార్టీ మండల కన్వీనర్ పెద్దిని వేణు

చంద్రుగొండ ప్రభాతవార్త :



పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ పెద్దిని వేణు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చంద్రుగొండలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవర్చుకోవాలని, అప్పుడే దేశ ప్రగతికి ఉపయోగపడతారని అన్నారు. ప్రతి ఒక్కరూ సమస్యలపై పోరాటం చేయాలని, అవసరమైతే.. ఉద్యమబాట పట్టాలని, ఆ కాలంలోనే సుందరయ్య ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి జాతిని మేల్కొల్పారని కొనియాడారు. పార్లమెంట్లో ప్రతిపక్ష నేతగా ప్రజాసమస్యలపై పోరాటాలు చేశారన్నారు. ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని, తన సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి రాంరెడ్డి, విప్పర్ల వెంకటేశ్వర్లు, రామదుగు వెంకటాచారి, చల్లపల్లి రాజా, మారుతి నాగేశ్వరరావు, రాయి రాజా, నాగుల్ మీర, నాగేశ్వరరావు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ నూతన తహసిల్దార్‌ను కలిసిన కొత్వాల



పాల్వంచ మే 19 ప్రభాతవార్త:

పాల్వంచ మండల నూతన తహసిల్దారు గా బాధ్యతలు చేపట్టిన దారా ప్రసాద్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ ను కలిసిన కొత్వాల వివిధ రెవెన్యూ విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీర్ణోద్ధరణ పూర్వక ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవం పూజలు

- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ మే 19 ప్రభాతవార్త:




పాత పాల్వంచ లోని చింతలచెరువు కట్ట పై ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామివారి దేవాలయంలో జీర్ణోద్ధరణ పూర్వక ప్రతిష్టా మహాకుంభాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన పూజల్లో స్థాపిత దేవత పూజలు, ప్రసాదన్యాసము, బ్రహ్మ శిలా సంస్కారం, రత్నన్యాసము, ధాతున్యాసము, బీజాన్యాసము, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం ప్రధాన అర్చకులు సర్వదేవభట్ల జితేందర్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజలు అనంతరం అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోతు కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవము

- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ మే 19 ప్రభాతవార్త:



పాల్వంచ మండలం పరిధి పాత సూరారం లోని కోయ గుంపులో ఘనంగా శ్రీ శీతల పరమేశ్వరి నాభి శిలా (బొడ్రాయి), ముత్యాలమ్మ, పోతురాజు, మరియు తత్ పరివార దేవతామూర్తుల ప్రాణ, విగ్రహప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. సోమవారం తుంగారం సిద్ధాంతి బ్రహ్మశ్రీ వేల్పుల వీరస్వామి శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు పూజలు జరుపుతున్నారు.ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెస్సు రాములు, కొర్సా వీరభద్రం, మెస్సు రాము, మెస్సు పద్మారావు, తోలెం బాబూరావు, పోడియం సత్యం, నక్కరబోయిన సైదులు, బోళ్ల కృష్ణ, పులిగుజ్జు సీతారాములు, పులిగుజ్జు రాము, గలిగే మహేంద్ర, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన తహసీల్దారుగా భుక్య గన్యా

ములకలపల్లి మే 19 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల తహసీల్దార్ గాభుక్యా గన్యా సోమవారం విధుల్లో చేరారు. భద్రాచలం ఆర్డీవో ఆఫీస్‌లో డీఏటిగా పనిచేస్తూ,, బదిలీపై ఇక్కడ కు రాగా, ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన పుల్లారావు అన్నపు రెడ్డి పల్లికి బదిలీపై వెళ్ళారు.

# వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి -బీఎస్పీ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలో వలస ఆదివాసులకు బీసీ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వాలని స్థానిక రెవిన్యూ కార్యాలయం ముందు ఆదివాసులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ .. 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మమేకమై జీవిస్తున్న ఈ ఆదివాసీలను వలస అనేటువంటి పేరుతోటి ప్రభుత్వాలు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం ఎంతో అన్యాయమని అన్నారు. క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు చదువులు నాశనం అవుతున్నాయని వారి భవిష్యత్తు పాడవుతుందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ ఆదివాసి బిడ్డల ఆవేదనను అర్థం చేసుకొని తక్షణమే వలస ఆదివాసులకు కుల ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని తద్వారా ఈ ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ ఆదివాసీల అందరిని ఐక్యం చేసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆదివాసీలతో కలిసి స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహాసిల్దార్ తాసిల్దార్ మాట్లాడుతూ .. ఈ సమస్యకు సంబంధించి కోర్టులో విచారణ జరుగుతుందని కోర్టు నుంచి గైడ్లెన్స్ వచ్చిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తారని ప్రస్తుతానికి ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తామని తద్వారా ఈ సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామని, ఇదివరకే ఇచ్చిన సర్టిఫికెట్లు పై విచారణ జరిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్, చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్, ఆదివాసి గ్రామ పెద్దలు చందు, జోగయ్య, రామయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుందరయ్య జీవితం ఆదర్శవంతమైనది

**-సుందరయ్య స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేద్దాం ... సీపీయం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలలో సుందరయ్య జీవితం ఆదర్శవంతమైందని ఆయన స్ఫూర్తితో పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి. నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు లు అన్నారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాదెళ్ల లీలావతి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ భూస్వాముల కుటుంబంలో జన్మించిన సుందరయ్య అణగారిన వర్గాల కోసం పరితపించారని అన్నారు. ప్రజా ప్రతినిధిగా పార్లమెంటులోనూ, శాసనసభలోనూ ప్రజా సమస్యలపై సమగ్రమైన విశ్లేషణతో ప్రసంగించే వారిని అన్నారు. సుందరయ్య నిజాయితీగా, నీరాడంబరంగా జీవించారని అన్నారు. సుందరయ్య చిన్ననాటి నుండే సామాజికంగా జరుగుతున్న వివక్షతను నిలదీశాడని అందుకోసమే తన పేరు చివరలో రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని ముందుకు సాగారని అన్నారు. దేశంలో మొదటిసారిగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కూలి దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించారని అన్నారు. ఆయన నిరంతర విద్యార్థిగా అనేక అంశాలపై అధ్యయనం చేసేవారని గుర్తు చేశారు. కామ్రేడ్ సుందరయ్య స్ఫూర్తితో భద్రాచలం పట్టణంలో నిర్మాణాత్మకమైన పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, ఉస్తేల జ్యోతి, అజయ్ కుమార్, కొలగాని రమేష్, ధనకొండ రాఘవయ్య, డి కనక శ్రీ, ప్రజానాట్యమండలి నాయకులు దేగల మాధవరావు, శాఖ కార్యదర్శులు సీత, గోవర్ధన ఝాన్సీ, సీనియర్ నాయకులు ముత్తయ్య మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామానికి చెందిన వెల్లిపాక అలివేలుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.23వేల విలువ గల చెక్కును సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు భద్రాచలంలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై పనిచేసిన కళాకారుడు సైదయ్య

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



సీపీయం పార్టీ పట్టణ కమిటీ సభ్యునిగా, ప్రజా కళాకారునిగా నిత్యం ప్రజలతో మమేకమై పనిచేసి ప్రజల గుండెల్లో నిలిచిన కళాకారుడు అమరజీవి కామ్రేడ్ సైదయ్య అని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు అన్నారు. సోమవారం కామ్రేడ్ సైదన్న 22వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్ అధ్యక్షతన కొత్త కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త కాలనీ ఏర్పాటులో, కాలనీ అభివృద్ధిలో కామ్రేడ్ సైదయ్య కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ పాలకులు , భద్రాచలం అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో పయనిస్తుందని విమర్శించారు. భద్రాచలం అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నీడలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని, అదే సైదయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని పిలుపునిచ్చారు. వర్ధంతి సభ ప్రారంభంలో పార్టీ పతాకాన్ని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస్,కోరాడ శ్రీనివాస్ అజయ్ కుమార్, ధనకొండ రాఘవయ్య,డి.కనక శ్రీ, శాఖ కార్యదర్శులు గోవర్ధన ఝాన్సీ, డి రామకృష్ణ, సీత, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి.సతీష్ కుమార్ స్థానిక నాయకులు రమణ, సుశీల,సరోజినీ,హైమావతి లంబురమణ, కుటుంబ సభ్యులు సైదయ్య కుమారుడు తోటకూర సందీప్, మేనల్లుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య,యలమంచి సీతారామయ్యల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**-సిపిఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని, సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలి కామ్రేడ్ సుందరయ్య అని సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం దుమ్ముగూడెం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎలమంచి సీతారామయ్య స్తూపం, గుడ్ల శివరావు స్తూపాల దగ్గర పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచి సీతారామయ్య చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేతలు సుందరయ్య , సీతారామయ్య ల స్ఫూర్తితో ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది, పాల్గొన్న నాయకులు కార్యకర్తలు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీను బాబు, సీనియర్ నాయకులు బొల్లి సూర్యచంద్రరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, కొడాలి లోకేష్ బాబు,బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి,వాగే ఖాదర్ బాబు, సున్నం నరసింహ చారి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తెల్లం ధర్మయ్య, మహమ్మద్ బేగు, సోడి రాంబాబు,యనబోయిన వెంకట నరసయ్య, కాక కృష్ణ, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, కల్లూరి వీరభద్రం, కల్లూరి దేవి, లక్ష్మయ్య, గుడ్ల సాయి రెడ్డి, మాజీ ఎంపీటీ సిల్వ కుమార్, అచ్చిరాజు, బిల్లపాటి రంగారెడ్డి, సరియం ప్రసాద్,వార్సా చిన్నారావు, బైరెడ్డి సతీష్, హుస్సేన్, ప్రేమ్ కుమార్, నరసింహారావు, గణేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.






# బోనకల్ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన రమాదేవి

బోనకల్ ప్రభాతవార్త:



మండల తహసీల్దార్గా మద్దెల రమాదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆమె బదిలీపై బోనకల్ కు వచ్చారు.గతంలో ఇక్కడ పని చేసిన అనిశెట్టి పున్నం చందర్ మహబూబాబాద్ జిల్లాకు బదిలీఅయ్యారు.ఈ సందర్భంగా నూతన తాహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలకుమెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని ఆమె అన్నారు. అదేవిధంగా భూ సమస్యలకు పరిష్కారం వేగవంతం అయ్యేందుకు కృషి చేస్తానని దానికి మండలంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధం

**- నిబంధనలు పాటించుకుంటే జరిమానాలు కఠిన చర్యలు తప్పవు**

**- మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్**

మధిర మే 19 ప్రభాతవార్త :



మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణకు విఘాతంగా మారిన ప్లాస్టిక్కు పూర్తి స్థాయిలో మీరు గురించి చర్యలు భాగంగా మున్సిపాలిటీలో ప్లాస్టిక్ పై నిషేధాన్ని విధించినట్లు కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం మధిర పట్టణ పరిధిలో మున్సిపల్ యంత్రాంగం సిబ్బందితో కలిసి వర్తక వ్యాపార సముదాయాలు చిరు వ్యాపారుల దుకాణాలను, హోటల్లు బేకరీలు తనిఖీ చేశారు. పట్టణంలోని అన్ని హోటల్ లపై, బేకరి లలో ఫుడ్ క్వాలిటీ చెక్ చేశారు. ప్లాస్టిక్ వాడకం పై గతంలో పలుమార్లు నిషేధం విధించినప్పటికీ దీని పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించని పరిస్థితులు కొనసాగాయని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు ఇతర ప్లాస్టిక్ సంబంధిత వస్తువుల వాడకాలని నిషేధించడం జరిగిందని దుకాణ యాజమాన్లకు కమిషనర్ వివరించారు. ప్రత్యేకించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు గ్లాసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపిన ఆయన వీటి వాడకాన్ని నిలుపుదల చేయాలని సూచించారు. ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించకుండా అమ్మకాలు చేయడం వాడకం చేయడం చేస్తే జరిమాణాలు విధించడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిలుపుదల చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతిరోజు ఆహార పదార్థాల నాణ్యతలపై, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. .ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సాయి కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రేవతి, వేణుగోపాలకృష్ణ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో లంకాసాగర్ ప్రాజెక్టు

**-కనీసం మరమ్మతులకు నోచుకోని మధ్య తరహా జలాశయం**

**-నిధులు విడుదల కోసం అధికారులు ఎదురుచూపులు**

**-నిధుల విడుదలలో నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం తీరు**



**పెనుబల్లి, ప్రభాతవార్త,మే19:** నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి వేంసూరు మండలాల్లోని రైతాంగానికి వరప్రదాయని వేలాది మంది రైతు కుటుంబాలకు జీవనోపాధ్యాయులైన లంక సాగర్ ప్రాజెక్ట అనేక సమస్యలతో కుమారి



వెతుతుంది రుతుపవనాలు మొదలై ఓ పక్కన వర్షాలు పడుతు న్నా ప్రాజెక్టుకు చేయాల్సిన కనీసం మరమ్మతులను కూడా చేయలేని స్థితిలో అధికార యంత్రాంగం, ప్రభుత్వం తీరు ఉంది. రెండు మండలాల పరిధిలోని సుమారు పదివేల ఎకరాలకు నిర్వహించే ఈ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అన్నదాతలు రెండు మండలాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభమై అధిక వర్షాలకు వచ్చే వరద నీటితో ఎప్పుడు ఏం జరుగుతుందా అని పరిసర గ్రామాల ప్రజలు దిక్కువిక్కుమని కదుపుతో కాలాన్ని వెళ్ళదీస్తున్నారు. వరద ఉధృతి ఎక్కువ అయినప్పుడు డ్యాం వద్ద పడేసేటటువంటి షట్టర్లు పూర్తిగా తుప్పు పట్టిపోయి శిథిలావస్థకు చేరాయి వీటిని దొంగలించడానికి దొంగలు సైతం అనేక షట్టర్లను తీసి దొంగలించే ప్రయత్నం చేస్తున్నారు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు లేవడం ద్వారా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిని నిల్వ ఉంచుకునేందుకు అవకాశం ఉంటుంది అదేవి ధంగా వర్షాకాలంలో ప్రాజెక్టుకు వచ్చే వరద నీటిని చూసి ఆనందించే అనేక మంది పర్యాటకులకు లంక సాగర్ ప్రాజెక్టు ఓ పర్యాటక ప్రాంతం అలాంటి లంక సాగర్ ప్రాజెక్ట వద్దకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది ప్రాజెక్టు కుడివైపున ఉన్న కట్ట,ఎడమవైపున ఉన్న కట్టలు బీటలు బారడంతో ప్రాజెక్టు భద్రత పై రైతాంగం, లోతట్టు ప్రాంతాల గ్రామాల ప్రజలు, పర్యాటకులు భయాందోళనకు గురవుతున్నారు. అధికార యంత్రాంగం అనేకమార్లు ప్రాజెక్టు మరమ్మత్తులు అవసరమైన నిధుల కొరకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి పంపించిన ప్రభుత్వం నుండి మాత్రం పైసా నిధులు విడుదల కావడం లేదు. దీంతో ఇరిగేషన్ అధికారులు మాత్రం చేసేదేమీ లేక మిన్నకుండిపోతున్నారు. లంక సాగర్ కుడి ఎడమ డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ ద్వారా వేలాది ఎకరాలు పండడమే కాకుండా బ్యాక్ వాటర్ ద్వారా రాజుగూడెం, పల్లెవాడ,చౌడారం, లంకపల్లి,మండాలపాడు, అడవి మల్లెల గ్రామాల్లోని వేలాది ఎకరాలకు నీరు అందిస్తూ వేలాది కుటుంబాలు ఆధారపడి బతుకుతున్న ఈ ప్రాజెక్ట్ మరమ్మత్తులకు నిధులు విడుదల చెయ్యకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ప్రాజెక్ట్ డ్యామ్ దగ్గర రెండు వైపుల నుండి కూడా నిత్యం నీరు లీకు అవుతుండటం కూడా రైతులు ప్రాజెక్ట్ భద్రత పై ఆందోళన చెందటానికి ఒక కారణం. బ్యాలన్సింగ్ రిజర్వాయర్ అయిన లంకాసాగర్ ప్రాజెక్ట్ మారమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి వచ్చే వ్యవసాయ కాలానికి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతాంగం కోరుతుంది.



# ఇల్లందులో జోరుగా మనీ లాండరింగ్

**-లైసెన్స్ లేకుండానే కోట్లల్లో దందా**

**ఇల్లందు టౌన్, మే 20, ప్రభాతవార్త:** అక్కడ నడుస్తున్నవి పేరుకే షాపులు... కానీ తెరచాటున జరుగుతున్నదంతా వడ్డీ వ్యాపారం. పేదల అవసరాలను ఆసరా చేసుకుంటున్నా బడా వ్యాపారులకు ఇదో పెద్ద దందాగా మారింది.. ఎక్కడ కూడా లైసెన్సుల ఊసే లేదు. అంతా చీకటి వ్యాపారం. కోట్లల్లో వ్యాపారం జరుగుతున్నా చిల్లి గవ్వ కూడా ప్రభుత్వ ఖజానాకు చేరడం లేదు. అయితే ఇదంతా బహిరంగ రహస్యమే అయినా ఎవరు స్పందించని వైనం.. ఇది ఎక్కడో కాదు ఇల్లందు నడిబొడ్డున జరుగుతున్న అక్రమ వ్యాపారం.. ముఖ్యంగా పట్టణంలోని ఆమ్ బజార్లో ఈ తంతు గత కొన్ని ఏళ్లుగా జరుగుతున్నది. అయినా అధికారులు ఎవరూ అటువైపు కూడా తిరిగి చూడడం లేదు. దీంతో ప్రజలకు అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇల్లందు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పరిసర ప్రాంతాల ప్రజలు నిత్యం ఇల్లందుకు వస్తుంటారు. ప్రధానంగా అంబజార్ కు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. పేద, మధ్య తరగతి ప్రజలు తమ అవసరాల కోసం బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తీసుకెళ్తుంటారు. ఎక్కడ కూడా సరైన రసీదులు కూడా ఇవ్వని పరిస్థితి. పైగా అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. గడువులోపు వడ్డీ చెల్లించకపోతే చక్రవడ్డీలు వేస్తూ బంగారాన్ని కూడా స్వాహా చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో డబ్బులు ఇచ్చినా బంగారం తిరిగి ఇవ్వకుండా గడువు తీరిపోయిందని బెదిరిస్తున్న సందర్భాలు ఉన్నాయని తెలుస్తోంది. ప్రభుత్వ బ్యాంకుల్లో కూడా బంగారానికి డబ్బులు వచ్చే అవకాశం ఉన్నా చాలా తక్కువ డబ్బులు ఇస్తుండడంతో ప్రవేటు వ్యక్తులను ఆశ్రయిస్తున్నారు. దీనినే ఆసరా చేసుకుంటు అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్నారు.

**-లైసెన్సులు తీసుకోవాలంటే**

మనీ లాండరింగ్ వ్యాపార చేయాలంటే లైసెన్స్ తప్పనిసరి. పోస్ట్ ఆఫీస్ లో నగదు డిపాజిట్ చేయడం, ఆదాయపు పన్ను రిటర్న్స్, ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ స్టేట్మెంట్ తో సహ తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. జిల్లా రెవెన్యూ అధికారుల ఆమోదం పొందాలి. అయితే ఈ నిబంధనలేవి పాటించకుండానే గుట్టుగా వ్యాపారం సాగిస్తున్నారు. గత మూడున్నర ఏండ్లుగా కొత్త లైసెన్సులు తీసుకోవడం లేదు. గతంలో ఉన్న లైసెన్సును రెన్యువల్ చేయించుకోలేదు. మనీ ల్యాండరింగ్ లైసెన్స్ గడువు కేవలం ఒక సంవత్సరం మాత్రమే. గడువు ముగిసిన తర్వాత రెన్యువల్ తప్పనిసరి. కానీ అవేమీ లేకుండానే పెద్ద ఎత్తున పేదల రక్తం పీలుస్తున్నారు.

**-ఇతరుల పేరుతో ఉన్న లైసెన్సులను**

కొంతమంది వ్యాపారులు ఇతరుల పేరుతో ఉన్న లైసెన్స్ న్స్ లను వాడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మనీ లాండరింగ్ వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.




# చిన్నఅరుణాచలంలో శాస్త్రోక్తంగా సహస్ర లింగ ప్రతిష్ఠాపన



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో గల ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలంలో సోమవారం 1008 (సహస్ర) లింగాల ప్రతిష్ఠాపన మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ముందుగా 9 అడుగుల బాణ లింగాన్ని ప్రతిష్ఠ చేశారు. ప్రతిష్ఠాపన కార్యక్రమంలో వివిధ జిల్లాల మండలాల భక్తులచే వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య యంత్ర సహిత బ్రహ్మసూత్ర శివలింగాలను ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు.



అనేక గ్రామాల నుంచి భక్తులు ఆశేషంగా తరలివచ్చారు. ప్రతి ఒక్కరు కూడా బ్రహ్మసూత్ర శివ లింగాల ప్రతిష్ఠాపలో పాల్గొనడం అనేది పూర్వజన్మ సుకృతం అని అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకులు శివనాగ స్వామి వారు తెలియజేశారు.

# భద్రాద్రి రామయ్యకు వెండి అభిషేకం జల్లెడ వితరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించే సమయంలో ఉపయోగించే వెండి విరాళాన్ని కొత్తగూడెంకు చెందిన బాబు, కమల దంపతులు సోమవారం వితరణ చేశారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. జల్లెడ బరువు 600ల గ్రాములు ఉందని, దీని విలువ రూ.50వేలు ఉంటుందని తెలియజేశారు.

# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సోమవారం వరంగల్‌కు చెందిన రామవీరస్వామి, విమల దంపతులు రూ.1,00,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు బింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# దుమ్ముగూడెంలో అబ్బుర పరిచిన హరివిల్లు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలో సోమవారం సాయంత్రం వాతావరణ మార్పులలో భాగంగా హరివిల్లు (ఇంద్రధనుస్సు) అబ్బుర పరిచింది. సూర్యరశ్మి మరియు వర్షపు చినుకుల కలయిక వలన ఇంద్రధనుస్సు ఏర్పడుతుందని, వర్షం తర్వాత సూర్యుడు వెలుతురు చేసినప్పుడు, సూర్యకాంతి వర్షపు చినుకుల గుండా వెళుతుండగా విభిన్న రంగులుగా విడిపోతుందని, దీనిని డిస్పర్షన్ అని కూడా పిలుస్తారని పలువురు భౌతిక శాస్త్ర నిపుణులు పేర్కొన్నారు. కాగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన పర్ణశాల దేవాలయం వద్ద ఏర్పడిన ఇంద్ర ధనుస్సు కనువిందు చేసింది. పలువురు భక్తులు, పర్యాటకులు, భద్రాచలం ప్రాంత వాసులు తమ చరవాణిలో బంధించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసుకున్నారు.

# సేంద్రీయ సాగు పంటల ఆర్గానిక్ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఖమ్మంలో సహజ సిద్ధమైన ఉత్పత్తుల హెల్త్ మార్కెట్ ఏర్పాటు**
**-రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకునేలా ఏర్పాట్లు**
**-వీడియోస్ కాలనీ సమీకృత మార్కెట్ లో ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం మార్కెట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, మే 19, ప్రభాత వార్త : సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వల్ల ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం ఎన్ఎస్పీ రోడ్, వీడియోస్ కాలనీ లోని సమీకృత మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరుపయోగంగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను ఆర్గానిక్ ఉత్పత్తుల మార్కెట్ గా ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సహజ సిద్దంగా పండించే పండ్లు, బియ్యం, పలు రకాలైన ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని, మార్కెట్ కు ఆకర్షనీయమైన రంగులు వేయాలని, రైతులకు స్టాల్స్ కేటాయించాలని, వివిధ రకాల సూచనలు చేస్తూ వారం, పది రోజులలోపు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రసాయనాల వాడకాల ఉత్పత్తుల వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, దళారులు లేకుండా రైతులు నేరుగా అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, ఇప్పుడు ఉన్న కాలంలో మాత్రం మన ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతున్నాడమని అన్నారు. అర్గానిక్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, సరైన వేదిక కోసం ఖమ్మం జిల్లాలో వారం, పది రోజులలోపు ఆర్గానిక్ ఉత్పత్తులతో హెల్త్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, మార్కెట్ కార్యదర్శి శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల రాష్ట్ర రజతోత్సవ సభలను జయప్రదం చేయండి

**- హైదరాబాద్ లో జరిగే మహాసభలకు జర్నలిస్టులు భారీగా తరలి రండి**
**-టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి**



ఖమ్మం మే 19, ప్రభాత వార్త : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల రజతోత్సవ వేదికలు హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామని, ఈ సభలను జర్నలిస్టులు విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని శ్రీ రక్ష రిహాబ్ బుద్ధ సెంటర్ లో యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం తమ యూనియన్ పనిచేస్తూ వస్తుందని తెలిపారు. ఈనెల 31న హైదరాబాద్ లో జరిగే పి జె ఎఫ్ రజతోత్సవ సభకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని అందుకు అవసరమైన ఏర్పా ట్లను ముం దుగానే నమకూర్చుకోవాలని సూచించారు. పండగ వాతావరణం తలపించే రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో జర్నలిస్టులను చైతన్య పరుస్తూ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశం లో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టీవీ జిల్లా బ్యూరో బి.ఉదయ్, వనం నాగ య్య, టి. ఎస్.చక్రవర్తి, మందుల ఉపేందర్ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుకార్యదర్శిలు యలమండల జగదీష్, కర్రిషా అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు శ్రీధర్ శర్మ ,హరీష్, , ముత్యాల కోటేశ్వరరావు , బిక్కిగోపి, మూలజీవన్ రెడ్డి, వెంకటకృష్ణ, శేఖర్, నల్లమోతు శ్రీనివాస్ రావు, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కిరణ్, ప్రజావాక్యం వెంకటేశ్వర్లు, మోహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు

ఖమ్మం కార్పొరేషన్ మే 19 ప్రభాత వార్త : ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తుదారులతో మాట్లాడారు. వారు ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో తెలుసుకుని సంబంధిత విభాగాలకు ఆ సమస్యలను అప్పగించారు. కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు తక్షణమే పరిష్కరించగలిగినవి అయితే, ఇప్పుడే పరిష్కారం చూపించాలి. శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరుగా నాకు పంపించాలి," అని స్పష్టంగా




ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని, ఈ ప్రజావాణి ప్రజలకు సేవలు అందించడమే ప్రాధాన్యమని కమిషనర్ అన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగేలా లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు నేరుగా గుర్తించి, అవి పరిష్కారానికి దారితీసేలా చేయడం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారి వసుంధర ఇంజనీరింగ్ ఈ ఈ కృష్ణ లాల్ తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం నగరం పర్యావరణం పచ్చదనం సుందరీకరణ లక్ష్యంగా ముందుకు



ఖమ్మం కార్పొరేషన్ మే 19 ప్రభాతవా ర్త : నగరపాలక సంస్థ, ఖమ్మం సిటీ బ్యూటిఫికేషన్ (నగర సౌందర్య పరచే) కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ముం దుకు తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని రహదారుల మధ్య ఉన్న డివైడర్లలో వివిధ రకాల సుందరమైన పూల మొక్కలను నాటించడం జరిగింది . దీనివల్ల నగరానికి ఒక కొత్త రూపు దిద్దుకుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు, ప్రజల్లో గ్రీన్ జీవన విధానంపై అవగాహన పెరుగుతోంది. ప్రతిరోజూ ఈ మొక్కలకు వీడింగ్ (కంచెను తొలగించడం) వాటరింగ్ (నీరందించడం) వంటి నిత్య నిర్వహణ చర్యలు చేపడుతున్నారు. వాటిని రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ, మొక్కల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. పర్యావరణం అనుకూలంగా ఉండేలా మరియు నగర దృశ్యాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ కృషి ద్వారా ఖమ్మం నగరాన్ని పచ్చదనంతో మెరిపించాలనే లక్ష్యంతో, నగరపాలక సంస్థ నిరంతరం శ్రమిస్తోంది.

## అధనపు కట్నం కేసులో 3 సంవత్సరాలు జైలు శిక్ష

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త : ఏన్కూర్ మండలం కు చెందిన నామా నరేష్ కు ( 30 ) అధనపు కట్నం కేసులో 3 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు జరిమాన 10,000/రుపాయలను విదిస్తూ మొదటి అధనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి శివరంజని సోమవారం తీర్పు చెప్పారు. శ్రీనివాసరావు కథనం ప్రకారం నాకూతురని నిందితుడికి 2752011 న వివహం జరిగింది. వీరి సంసారం కొన్ని సంవత్సరాలు మంచిగానే జరిగింది. తర్వాత కాలం నుండి అధనపు కట్నం తీసుకొని రమ్మని వేదిస్తున్నాడని, ఆ వేధింపులు కు తాళ్ళ లేక నిందితుడి బార్య 962019 న భర్త ఇంటి లోనే ఉరి వేసుకొని చనిపోయిందని ఏన్కూర్ పోలీస్ లకు పిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేసి నారు. అట్టి కేసు ను విచారించిన న్యాయమూర్తి మొత్తం సాక్షలను విచారించి నిందితుడి పై నేరం ఋజువు కావడంతో పై విదంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. మిగతా నిందితుల పైనా కేసు కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పి. పి. స్వప్నా వాదించగా, లైజన్ ఆఫీసర్ కె. శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ భరత్ హోంగార్డ్ శ్రీనివాసరావు లు సహకరించారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామానికి చెందిన చలపల్లి వంశీ (బన్నీ) ఇటీవల అనారోగ్యానికి గురవ్వడంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు చేయడంతో ఆపరేషన్ ఖర్చుతో కూడుకున్న విషయం కావడంతో వంశీ తల్లిదండ్రులు దుమ్ముగూడెం యువతను ఆశ్రయించగా ... దుమ్ముగూడెం, బండిరేవు గ్రామాల యువత సంయుక్తంగా కలిసి సేకరించిన రూ.34వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం వంశీ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వంశీ కుటుంబసభ్యులు యువతకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి ఒక్క ఉద్యోగి హాజరు శాతం పెంచుకోవాలి

- సక్రమంగా విధులకు హాజరుకావాలి
- మణుగూరు ఏరియా పీకేఓసీ పీవో టి. లక్ష్మీపతిగౌడ్



మణుగూరు, ప్రభాతవార్త, మే 19 ః

ప్రతి ఒక్క సింగరేణి ఉద్యోగి తమ హాజరు శాతం పెంచుకోవాలని మణుగూరు ఏరియా పీకేఓసీ పీవో టి.లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఆయన సోమవారం పీకేఓసీ ఏజెంట్ కార్యాలయం కాన్ఫిరెన్స్‌హాల్ నందు నిర్వహించిన గైర్హాజరు ఉద్యోగుల కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, విధులకు గైర్హాజరు కావడం వల్ల కుటుంబాలకు, సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందన్నారు. ప్రతి ఉద్యోగి తమ హాజరు శాతం పెంచుకోవడంతో పాటు సంస్థ అభివృద్ధికి శ్రమించాలన్నారు. ఇప్పటికైనా క్రమం తప్పకుండా సక్రమంగా విధులకు హాజరు కావాలని లేని పక్షంలో కంపెనీ నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ సౌరభ్ సుమన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఓంకారి బాపు, మేనేజ్‌మెంట్ ట్రైనీ వంశీకృష్ణ, ఎస్. చంద్రకిరణ్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ వాకర్స్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



మణుగూరు, ప్రభాతవార్త, మే19 ః

నేతాజీ వాకర్స్ క్లబ్ నూతనకమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా సామా శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి రామ్మూర్తి, కోశాధికారిగా వడ్లాని రమేష్, ఉపాధ్యక్షులుగా జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, మాలోత్ భద్రు, సహాయకార్యదర్శులుగా కాంపాటి ప్రసాద్, శంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దొబ్బల శేషగిరి, దేశబోయిన తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులుగా వాగబోయిన నాగేశ్వరరావు, రెడ్డం శంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, వంగా సతీష్, కురం రవి, భూక్యా హతీరాంలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ముఖ్యసలహాదారులుగా ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, పుచ్చకాయలశంకర్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కటకం సతీష్‌లను నియమించుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. అన్నివసతులతో కూడిన క్రీడాప్రాంగణం అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాలలో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తమను అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నుకున్న వాకర్స్‌క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, సంతోష్, రవీందర్‌నాయక్, తనుకు రమేష్, కరిమెల్ల శ్రీనివాసరావు, రమేష్, రవి, వినీల్, భద్రానాయక్, బీఎస్ఎన్ఎల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యదర్శికి ఘన స్వాగతం

తల్లాడ, మే 19, ప్రభాతవార్త





సిపిఎం సిద్ధాంత కర్త, వ్యవస్థాపకుల్లో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ సిపిఎం కార్యదర్శి జాన్‌వెస్లీకి కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. సోమవారం రాత్రి కుర్నవల్లిలోని తూర్పులోకారం నుండి దాదావు వేదిక వద్దకు ఓపెన్ టాప్ వాహనంపై జాన్‌వెస్లీతో పాటు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సిపిఎం సీనియర్ నేత తాతా భాస్కరరావు ప్రదర్శనలో అగ్రభాగాన ఉండగా మహిళా కార్యకర్తలు కోలాట దప్పులు, ఎర్రజెండాలు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. దాదాపు గంటకు పైగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మహిళా సంఘంతో పాటు కోలాట మహిళలు ఎర్రచీరలు, టోపీలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ర్యాలీకు మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు నాయకత్వం వహించారు.

# మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పుల్లారావు

అన్నపురెడ్డిపల్లి /చండ్రుగొండ ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం రాత్రి తాసిల్దార్ బదిలీ ఉత్తర్వులు జారీ చేయడంతో. ములకలపల్లి మండలంలో విధులు నిర్వహించి న తాసిల్దార్ జి పుల్లారావు సోమవారం అన్నపురెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించినారు ఇక్కడ పని చేసిన జగదీష్ ప్రసాద్ భద్రాచలం బదిలీపై వెళ్ళినారు ఈ సందర్భంగా తాసిల్దార్ పుల్లారావు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు గతంలో తాసిల్దార్ కు సహకరించిన విధంగానే తమకి కూడా ప్రజలు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి మైనార్టీ నేత గౌసుద్దీన్ ఆర్థిక సహాయం



కారేపల్లి , మే 19, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామం భారత నగర్ కాలనీ కి చెందిన వేమూరి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు సమాచారం తెలుసుకున్న జిల్లా మైనార్టీ నేత గౌసుద్దీన్ దశదిన కార్యక్రమ నిమిత్తము బాధిత కుటుంబానికి కుటుంబానికి సోమవారం 5000 రూపాయలు 50 కిలోల బియ్యంను బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌసుద్దీన్ ఆర్థిక సహాయం అందజేశారు . ఆపద సమయంలో మానవత్వం మంచి మనసున్న మనిషిగా మాకు చేతనందించినందుకు గాను ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్ చెవుల అనిల్ కుమార్ ఉదయ్ నరేష్ అబ్బుల్వాయిబ్ కాంతయ్య సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## అమరజీవి పుచ్చలపల్లి జీవితం ఆదర్శనీయం

- సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, మే19 ః



అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్నివర్గాల వారికి ఆదర్శనీయమని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని శ్రామికభవన్‌లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా జెండా ఎగురవేసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫాసిజం అంతమొందించడమే పుచ్చలపల్లి సుందరయ్యకు నిజమైన నివాళి అన్నారు. ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మింతమైందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, గౌరి, రాజు, కతీజాబేగం, మల్లేష్, కోటయ్య, మడి నర్సింహారావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

- జిల్లా కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు వినతి



మణుగూరు, ప్రభాతవార్త, మే19 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంటులో భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నెబాబూరావు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియా సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంటులో కాంట్రాక్టు వర్కర్లుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సంబంధిత కాంట్రాక్టర్, సూపర్వైజరు కంపెనీ నిబంధనలను, సింగరేణి సీఅండ్ఎండీ, జిల్లా కలెక్టర్, ఏరియా జెం ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా తమ ఇష్టారీతిలో ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారని, భూనిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## పోశకాహారకిట్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మే19 ః

మణుగూరు పీహెచ్‌సీలో సోమవారం అన్నిగ్రామాల్లోని టీబీ వ్యాధిగ్రస్తులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న పోశకాహారకిట్లను డాక్టర్ నిషాంత్‌రావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సత్తెమ్మ, జానకీ, అనసూయ, రాంప్రసాద్, రవి, తార తదితరులు పాల్గొన్నారు.



# ఫీజుల దిగులు లేదు.. చదువుల ఒత్తిడి లేదు!!

**మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి !!**

**ఫ్లెక్సీలు, కరపత్రాలతో ఉపాధ్యాయుల ప్రచారం..!!**

**ఉచితంగా దుస్తులు పుస్తకాలు**

*(పరకాల ప్రభాత వార్త)*

ఏ విద్య సంస్థకు వెళ్లినా... విద్య నేర్చుకోవాలి అంటే ప్రస్తుత పరిస్థితుల్లో విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు తరగతులు బోధించుటకు ట్యూషన్ ఫీజ్ అని, యూనిఫామ్ ఫీజు అని, విద్యార్థులు రావాణా చేయుటకు ఆటో చార్జీలు, బస్సు చార్జీలు అని, ప్రత్యేకమైన క్రీడలు నేర్చుకుంటే క్రీడలకు ఒక్కొక్క రకమైన క్రీడకు ఒక్కొక్క రకమైన ఫీజు, పుస్తకాలకు ఫీజులు, ఇలా ఫీజుల పైన ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుంచి లాగుతుంటే.. ప్రభుత్వ పాఠశాలలు దానికి వ్యతిరేకంగా అన్ని ఉచితంగానే నాణ్యమైన విద్యను, క్రీడలను అందిస్తామని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రతీ గ్రామ, మండల స్థాయిలో ఫ్లెక్సీలతో కొందరు, కరపత్రాలతో మరికొందరు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుప్వాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరుతున్నారు. అనుభవజ్ఞులైన, పోటీ పరీక్షలలో నెగ్గిన ఉపాధ్యాయులచే విద్యాబోధన అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పట్టణంలోని పలు ప్రాంతాలలోని ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఒత్తిడి లేకుండా సరైన సక్రమమైన విద్యను ఉపాధ్యాయులు సరళంగా ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యార్థులు పాఠ్యాంశాలు బోధిస్తారు. విద్యార్థులకు నిర్బంధించి విద్యను బోధించకుండా మానసికంగా ఉల్లాసంగా ఉండేలా పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు ఆడిస్తూ, తరగతి గదిలో చదువు నేర్పిస్తుంటారు. తద్వారా విద్యార్థుల్లో క్రీడలలో ఆడే సమయంలో ఉన్న పోటీ విధంగా తరగతి గదిలో చదువులో విద్యార్థులు పోటీ పడతారనిఉపాధ్యాయులు అంటున్నారు. తల్లిదండ్రులారా ఆలోచించండి.. ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి.. అని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు, పోటీ ప్రపంచంలో బాధ్యతాయుతమైన, క్రమశిక్షణతో కూడిన పౌరునిగా ఎదగడం కోసం మీకు అతి దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి అని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరుతున్నారు. మీ డబ్బులు మీ దగ్గరే.. మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర.. అని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు, స్వచ్ఛమైన గాలి వెలుతురు, విశాలమైన తరగతి గదులలో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన క్రీడామైదానం, అన్ని రకాల ఆటలు ఆడించేందుకు ఫిజికల్ టీచర్లు, గ్రంథాలయం, రీడింగ్ కార్నర్స్, ఒత్తిడి లేని చదువు, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసే విధంగా చిత్ర లేఖనం, పాటలు, నృత్యం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఫేర్ మొదలైన కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని ఉపాధ్యాయులు ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం రాగిజావా, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, ఆటలు, యోగా, కరాటే శిక్షణ, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పిల్లలను ప్రభుత్వ బడికి పంపించి బంగారు భవితకి బాటలు వేద్దాం.

## వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను ఘనంగా పున ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

*మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వాసన్ ఐ కేర్ హాస్పిటల్ పేద ప్రజలకు మంచి సేవలందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. హనుమకొండ లష్కర్ బజార్ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను సోమవారం ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూవాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఏ ఎస్ జి ఎంటర్ప్రైజెస్ దేశంలోనే ప్రీమియర్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పటల్ ను పున ప్రారంభం జరుపుకుంటోందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం వాసన్ ఐ కేర్ ఆసుపత్రి డాక్టర్ల బృందానికి చీఫ్ సర్జన్ !! మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రతన్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అతాధు నిక సౌకరాలతో,అందుబాటు ధరల్లో అందరికీ కంటి సంరక్షణ సేవలను అందించే దిశగా పున ప్రారంభం జరుగుతుందన్నారు. వాసన్ ఐ కేర్, ఏ ఎస్ జి గ్రూప్, భారతదేశం అంతటా 83 నగరాల్లో 176కు పైగా బ్రాంచ్ ఉన్నవని దశాబ్దాలకు పైగా కృషి చేసిన వాసన్, నాణ్యత, విశ్వసనీయత, సంరక్షణతో పాటు ప్రతి ఒకరికిఅందుబాటులో వైద్యం ఇవ్వటానికి సరికొత్త సేవలతో ముందుకు వచ్చిందని తెలిపారు. ఈ ప్రతిష్టాపన తెలంగాణలో అధునాతన, సౌకరవంతమైన కంటి సేవలను విస్తరించటానికి దృఢ సంకల్పం తో ముందుకు వచ్చిందని తెలిపారు. ఈ ఆసుపత్రి లో వివిధ రకాల కంటి పరీక్షలుఇక్కడ గ్లౌ కోమా, లాసిక్, డయాబెటిక్ రెటినోపతి, ఆకుప్లాస్టిక్ సమస్యలు, కార్నియల్ అలర్ట్, స్క్వింట్, న్యూరోఆప్తాల్ మాలజీ వంటి రోగాలనూ గుర్తించి, నయం చేయడంలో శిక్షణ పొందివైద్యులు ఉన్నారని తెలిపారు. ఈ పున ప్రారంభం సందర్భంగా వాసన్ ఐ కేర్ హాసిటల్ నందు ఈ నెల 25 తేదీన "బ్లూ డే" నీ పురస్కరించుకొని 5000 రూపాయలు విలువ గల కంటి పరీక్షలు ఉచితంగా నిర్వ హిస్తునట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, తోట పవన్, కల్లూరి పవన్, డాక్టర్ లు సర్దాన్ ఎండీ ఖాన్, రాజ్ కుమార్, వెంకట రామ నర్సయ్య, ప్రమీల, ఉదిత్ అజ్మని, సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మే 19*

నేడు రాయపర్తి మండలం,జగన్నాథపల్లి గ్రామంలో సుమారు రెండు కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల శంకుస్థాపన లో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు, గ్రామంలోకి వస్తున్న ఎమ్మెల్యే అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు, పూల గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు, విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల ముఖ్య నాయకులు నంగునూరి అశోక్ కుమార్శారద దంపతులు, ఎమ్మెల్యే యశ్విని ఝాన్సీ రెడ్డి, మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరికి నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా!!మరియు హై ఓల్టేజ్ సమస్యను నివారించడానికి గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే యశ్విని ఝాన్సీ రెడ్డి అన్నారు, త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు, సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు విద్యుత్ ఉపకేంద్రాని ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ ఉపకేంద్రం చుట్టుపక్కల గ్రామాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు, ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వ స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, యువత భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చానికి రాజీవ్ యువ వికాసం, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, మహిళ అభ్యర్థికి పెద్దపీఠ వేస్తూ మహాలక్ష్మి పథకాలు దేశానికి ఆదర్శమని, నాయకులందరూ ప్రజలకు పథకాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు, ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగి ంచుకోవాలని తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షుడు, మండల ముఖ్య నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక






## నేషనల్ ఓబీసీ హనుమకొండ,వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిగా తురాయి రజిని నియామకంచీ

*మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నేషనల్ ఓబీసీ హనుమకొండ వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిగా వరంగల్ బ్యాంక్ కాలనీకి చెందిన తురాయి రజిని ని నియమిస్తూ ఓ బి సి నేషనల్ కమిటీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, నేషనల్ ఓబీసీ కమిటీ వైస్ చైర్పర్సన్ శ్రీనివాసచారి సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఓబీసీ ఇన్చార్జి గా నియమించడం పట్ల తురాయి రజిని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమ కొండ, వరంగల్ నియోజకవర్గం ఓబిసి ల బలోపేతానికి కృషి చేస్తూ తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఓబీసీ కమిటీ పెద్దలకు, హనుమకొండ, వరంగల్ నియోజకవర్గ ఓబిసి బంధుమిత్రులకు రజనీ కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల మే 19 (ప్రభాత వార్త)*

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, హనుమాన్ దీక్ష స్వీకరించడం.. శ్రీరామ నామ జపంతో అంతా మంచి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ భవాని కుంకు మేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం



స్వామివారికి పూజలు నిర్వహించారు. గర్భాలయంలోని శ్రీ పార్వతీ సమేత కుంకుమేశ్వర స్వామి వారికి దర్శించుకుని రుద్రాభిషేకం, నైవేద్యం మహా మంగళారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలధారుల భజన, పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హనుమాన్ దీక్ష స్వాములకు ఎమ్మెల్యే భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయ స్వామివారి పూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై ఆంజనేయ స్వామి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్మిట్ లేని తుని ఆకు డీసీఎం సీజ్

*కొత్తగూడ మే 19 ప్రభాత వా*

కొత్తగూడ మండలంలోని రాంపూర్ గ్రామం నుండి రాత్రి అక్రమంగా తరలిస్తున్న తునికాకు డీసీఎంను టీఎస్ 26 టి ఏ 6369 పట్టుకున్న అటవీ శాఖ అధికారులు డీసీఎం లోడు చేస్తుండగా అటవీశాఖ అధికారులకు తెలియడంతో అదవిలో దాచిపెట్టడంతో ఎఫ్ డిఓ సమాచారం మేరకు బీట్ అధికారులు కొత్తగూడ రేంజి తరలించారు. దీని విలువ సుమారు మూడు లక్షల రూపాయల ఉంటున్నట్లు అధికారులు తెలిపారు.



# ఉద్దేశ్యపూర్వకంగానే ఆయిల్‌ఫెడ్‌పై ఆరోపణలు

- రైతులు పుకార్లను నమ్మవద్దు
- ఆయిల్‌ఫెడ్‌పై తప్పుడు ప్రచారం తగదు

**దమ్మపేట, మే 19 ప్రభాతవార్త:**





ఉద్దేశ్యపూర్వకంగానే ప్రభుత్వ రంగ సంస్థ అయిన తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌పై ఆరోపణలు చేస్తున్నారని పామాయిల్ రైతులు పేర్కొన్నారు. పామాయిల్ మొక్క పంపిణీలో అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంలో పామాయిల్ రైతు నాయకులు ప్రత్యేకంగా సమావేశమై అట్టి ఆరోపణలను తీవ్రంగా ఖండిరచారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్ మాట్లాడుతూ అత్యధిక ఓఆర్ ఇచ్చే బెస్ట్ కంపెనీ ఆయిల్‌ఫెడ్ అని, దీనినే ఇతర రాష్ట్రాల వారు ఫాలోఅవుతున్నారని ఈ తరుణంలో మన ఓఇఆర్‌ని దెబ్బకొట్టాలని కొన్ని ప్రైవేట్ కంపెనీల ఆలోచన అని అన్నారు. మనదగ్గర రెండుజిల్లాల్లో 48వేల మంది రైతులు ఉండగా దాదాపు 3లక్షల టన్నులను దిగుబడి వస్తుందని అన్నారు. సాధారణంగా వేసిన మొక్కల్లో అక్కడక్కడ చావులు ఉంటాయని ఇవి ఒకరానికి 2,4 సాధారణం అని అవి మనం గత 30ఏళ్ళుగా చూస్తూ సాగుచేసుకుంటూ వస్తున్నామని అన్నారు. అవి మొదట్లోనే సాగుచేసే రైతు గమనించి వాటిప్రదేశంలో వేరే మొక్కలు నాటడం జరిగేదని అన్నారు. కాని ఇప్పుడు మొక్కలు నాటి 5,6 ఏళ్ళ తరువాత చూసుకోకుండా ఉంటే అవి ఇప్పుడు కనబడే అవకాశం ఉందన్నారు. దీనిపై దుష్ప్రచారం చేసేవారిని తాను పిలిపించి మాట్లాడానని ఏదైనా సాగులో ఇబ్బందులో ఉంటే మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల దృష్టికి తీసుకువెళ్దామని చెప్పానని వారు అదేమి లేదని చెప్పి మరుసటి రోజు మరలా ప్రచారం చేస్తున్నారని అన్నారు. కావాలనే దుష్ప్రచారానికి కొందరు పూనుకున్నారని దీనిని గుర్తించాలన్నారు. ఆయిల్‌ఫెడ్ మొక్కలు బాగోలేదని ప్రైవేట్ కంపెనీల మొక్కలు బాగున్నాయని ప్రచారం చేస్తుండటంతో రైతులు వెనుకడుగు వేస్తున్నారని దీనిని మనం ఖండిరచాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. కొందరు కావాలనే రైతులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, దొడ్డ ప్రసాద్, శ్రీరాముల ప్రసాద్, ఆళ్ళ జంగం, కెవి సత్యనారాయణ, కాసాని ప్రసాద్, బుల్లికొండ నాగేశ్వరావు, చెలికాని ప్రసాదు, ఎర్ర వసంతరావు, ఎండి వలీపాషా, కరుటూరి కృష్ణ, దొడ్డ సత్యనారాయణ, పర్వతనేని ప్రభాకర్, దొడ్డ భాస్కరరావు, ఆడపా రాంబాబు, కాసాని మంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా పుచ్చలపల్లి వర్ధంతి

- నివాళులర్పించిన సిపిఎం నాయకులు
- భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు

**కామేపల్లి, మే 19 ప్రభాతవార్త:**





కామేపల్లి మండల సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో పు చ్చలపల్లి సుందరయ్య 40వ,వర్ధంతి కార్య క్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో ని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు.అనంతరం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చే యాలని పిలుపునిచ్చారు.అదే విధంగా మండల పరిధిలోని మద్దులపల్లి, పింజర మడుగు, లాల్యతండా, జాస్తిపల్లి,ఊటు కూరు తదితరి గ్రామాలలో వర్ధంతి సభ లు నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రె డ్డి,పార్టీ మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్,భాగం రామారావు, మంగీలాల్, అడపా ఉపేందర్,ఇంజం నాగభూషణం, కిన్నెర రామచంద్రయ్య, దేగల రాంబాబు, రామ్ సింగ్, సిఐటియు నాయకులు డి. పాపారాణి,శ్రీకాంత్,రాఘవులు, అప్పయ్య, ఎట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో తిరంగ ర్యాలీలో ఉద్రిక్తత

- ముస్లిం యువకులపై బీజేపీ దాడి
- రెండు వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ
- టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన

**క్రైమ్ ఖమ్మం మే 19 ప్రభాతవార్త:**



ప్రశాంతంగా తిరంగా ర్యాలీ జరుగుతుంది, ఒక్కసారిగా ముస్లిం యువకులకు... బిజెపి నాయకుల పరస్పరం ఘర్షణ చోటు చేసుకుంది... వేరసి రెండు వర్గాల మధ్య భాహి భాయి యువకులపై దాడి జరిగిన సంఘటన సోమవారం రాత్రి ఖమ్మం నగరంలో దారి తీసినది, ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న తిరంగా ర్యాలీ ముస్లిం యువకులు అడ్డుకున్నారు, దీంతో ఆగ్రహించు యువకులపై బీజేపీ నేతలు తిరగబడ్డారు, ఈ సందర్భంగా ముస్లిం యువకులను చితకబాది పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, అనంతరం భారీగా ఫోటోలు చేస్తూ సరళ వచ్చిన మైనార్టీ నాయకులు బిజెపి నాయకులు యుద్ధ వాతావరణం పరస్పరం ఘర్షణ పడ్డారు. తిరంగా ర్యాలీని అడ్డుకోవడం కోసం యువకులు ప్రయత్నించారు. ఈ క్రమంలో బిజెపి నేతలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఇరువర్గాలు పోలీస్ స్టేషన్ ముందు బాహిబాహి దిగారు, కట్టలు తీసుకొని పోలీస్ స్టేషన్ ముట్టడించడానికి ప్రయత్నించటం, నగరంలోని పోలీసులు పెద్ద ఎత్తున బలగాలతో అక్కడ చేరుకొని ఇరువర్గాలను చేదరగొట్టారు. జిల్లా పోలీస్ కమిషనర్ దత్తు ఆదేశాల మేరకు హుటాహుటిన టౌన్ ఏసిపి ఎస్పి రమణమూర్తి పర్యవేక్షణలో భారీ ఎత్తున పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకొని పరిస్థితి అదుపులో తీసుకొచ్చారు. పోలీస్ స్టేషన్లో ఇరువర్గాలను సముదాయించి అక్కడ నుంచి పంపించివేశారు. ఈ సందర్భంగా టూ టౌన్ పోలీస్ పోలీస్ స్టేషన్ వద్ద ఇన్స్పెక్టర్ బొమ్మర బాలకృష్ణ అదనపు బలగాలతో పరిస్థితులు చక్కదిద్దారు. పోలీస్ స్టేషన్ చుట్టూ నగరంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు రడం భాను ప్రకాష్, జిల్లెల్ల మాల మోహన్ బాబు, తాటిపాముల కరుణాకర్ నగరంలోని పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బందినీ భారీగా మొహరంపు చేశారు, ఇదిలా ఉండగా టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు.




# పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



**దమ్మపేట, మే 19 ప్రభాతవార్త:**

కమ్యూనిస్టు నిర్మాత స్వాతంత్ర సమరయోధుడు మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు మండల సిపిఎం పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎంద్రాతి అప్పారావు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్‌రావు. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, అప్పారావులు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా జీవితాంతం కృషి చేసిన మహానేత సుందరయ్య అని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా చిన్న వయసులోనే ఎదురు తిరిగి పేదలకు, కూలీలకు కూలి రేట్లు పెరగాలని, భూమిలేని పేదలకు భూములు పంచాలని తన వాటాకు వచ్చిన భూమి మొత్తాన్ని పేదలకు పంచిన మహానుభావుడు కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. కచ్చితంగా క్రమశిక్షణ కమ్యూనిస్టు విలువలను పాటించిన నాయకుడు, అసాధారణమైన త్యాగాలు చేసిన అత్యున్నత నిజమైన కమ్యూనిస్టు గొప్ప నేత అని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు, మొరంపూడి కేశవరావు, ఆబోతు చెన్నకేశవులు, కొప్పుల శ్రీనివాసరావు, మోరంపూడి సూర్యనారాయణ, మొరంపూడి రామ మోహన్ రావు, కాంతారావు, ఎల్లమంద తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ సర్జరీ పేషెంట్‌లను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, మే 19 ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని నాంపల్లి కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హార్ట్ సర్జరీ పేషెంట్‌లను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరామర్శించారు. సోమవారం కేర్ ఆసుపత్రిని సందర్శించిన జారె అక్కడ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న అశ్వారావుపేట మండలంలోని జమ్మిగూడెం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మిని, దమ్మపేట మండలంలోని నాయుడుపేట గ్రామానికి చెందిన రఘులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొన్నారు. వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

# పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంలో పయనిద్దాం: తాళ్లపల్లి

**కొణిజర్ల మే 19 ప్రభాతవార్త:**

ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంలో పయనించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అన్నారు. సోమవారం కొణిజ ర్లమండల కేంద్రంలో గల కామ్రేడ్ సంక్రాంతి రామచంద్రయ్య భవన్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం కామ్రేడ్ మోత్కూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ కొప్పుల కృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూస్వాములు, జమీందారులు, జాకీర్దారుల పై, పీడిత ప్రజలను చైతన్యం చేసి బంధూకులు పట్టించినటువంటి మహోన్నత విప్లవకారుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆ మహత్తర పోరాటానికి



నాయకత్వం వహించిన మహనీయుడతను అంతేకాకుండా చట్టసభల్లో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై విన్నవించేవాడు. అధికార పక్షం సైతం సుందరయ్య గారు లేవనెత్తినటువంటి సమస్యలను పరిష్కరించే దాని కొరకు ఆ కాలంలో పనిచేసేది. ప్రస్తుతం మన ముందు ఉన్నటువంటి కర్తవ్యం ఆయన చూపిన మార్గంలో పయనించి సమాజాన్ని మార్చేలా కంకణబద్ధులం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు,పార్టీ మండల కమిటీ సభ్యులు తాళ్లపల్లి విజయ, తాతా వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో వర్గ పోరాటాలు నిర్వహించాలి: భూక్యా

**కొణిజర్ల మే 19 ప్రభాతవార్త:**

కమ్యూనిస్టు ఉద్యమ నేత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ రథసారథి పుచ్చలపల్లి సుందరయ్య ఉద్యమ స్ఫూర్తితో వర్గ పోరాటాలను నిర్వహించడం ద్వారానే ఆయనకు ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ల అవుతామని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. కామ్రేడ్ జోనబోయిన అంజయ్య అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ మండల పరిధిలో సీతారాంపురం, రెడ్డిగూడెం గ్రామాలలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సుందరయ్య జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపాలు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలయసి ఘనంగా నివాళులర్పించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నేడు దేశంలో రోజురోజుకు పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుందని దేశ సంపదను, ప్రభుత్వ సంస్థలను కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై కమ్యూనిస్టుల నాయకత్వన పోరాడి కమ్యూనిస్టు పార్టీలను బలోపేతం చేయటమే లక్ష్యంగా ప్రజల్లో ఉండి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఇటీవల అనేక హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చినటువంటి పాలక పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయించడానికి ప్రజాక్షేత్రంలో నిరంతరం పనిచేస్తూ




రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు, ఇల్లు లేని పేదలకు ఇల్లు, భూ సమస్యపై సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆ విధంగా చేస్తామని ఆయన అన్నారు, కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సిపిఎం కొనిజర్ల మండల కార్యదర్శి, చెరుకుమల్లి కుటుంబరావు, మండల నాయకులు, శాఖ కార్యదర్శి ఉప్పర్ల రమేష్, బొమ్మినేని ఉమాదేవి, నెల్లూరి శ్రీనివాసరావు, కొనకంచి రామారావు, కొప్పుల నాగయ్య, సత్తెనపల్లి ఉపేందర్, జోన బోయిన పోల్ రాజ్, సత్తెనపల్లి రాము, ఉప్పెర్ల అనంతకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి బోనం ఎత్తిన మహిళలు



**కామేపల్లి, మే 19 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామం లో గంగమ్మతల్లి జాతర మహోత్సవ పండుగ ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలం తా బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా నైవేధ్యం ను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళ లు, యువజనులు, యాదవులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్స్టేషన్ పునః ప్రారంభించిన అధికారులు

## - జిల్లా కలెక్టర్ జోక్యంతో ప్రారంభం

**కారేపల్లి మే19 ప్రభాతవార్త :**



సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో విద్యుత్ అధికారులు సోమవారం పునః ప్రారంభించారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో 2016 సంవత్సరం నందు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టారు. దీనికి సంబంధించి స్థల దాత లాకావత్ లక్ష్మి 14 కుంటల భూమిని అప్పగించారు. స్థలానికి బదులుగా కుటుంబానికి ఉపాధి అవకాశం కల్పిస్తామని మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో మాట్లాడారు. దీనికి సంబంధించి పలుమార్లు విద్యుత్ సబ్స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. సంవత్సరాలు గడిచిన ఈ విషయమై తన కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించలేదని తెలుపుతూ స్థల దాత లాకావత్ లక్ష్మి గత శుక్రవారం విద్యుత్ ఉపకేంద్రానికి తాళం వేసిన విషయం విధితమే. ఈ విషయమై మే 10వ తేదీన లింగాల సబ్ స్టేషన్ నందు బాధితురాలి మాజీ ప్రజా ప్రతినిధులతో విద్యుత్ అధికారులు మాట్లాడారు. ఔట్సోర్సింగ్ విధానంలో ఆపరేటర్ గా ఉపాధి అవకాశం కల్పిస్తామని తెలిపారు. అయితే సోమవారం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన సబ్ స్టేషన్ సమస్య పై గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ను కలిసిన భాగ్యనగర్ గ్రామస్తులు మాజి జడ్పీటీసీ జగన్ నాయక్ ఇస్లావత్బన్సీ లాల్,బానోత్ రాజేష్ నాయక్, గూగులోత్ హారు, సమస్యను వివరించారు .ఈ క్రమంలోజిల్లా కలెక్టర్ వెంటనే స్పందించిసబ్ స్టేషన్ ప్రారంభించాలని మండల అధికారులను ఆదేశించడంతో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్ కుమార్ విద్యుత్ శాఖ ఏడి ఆనంద్ జై శ్రీనివాస్ రెడ్డి విజిలెన్స్ ఎస్ఐ సీఐ కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి

## - ఏఓ ఎండి. తాజుద్దీన్

**తల్లాడ, మే 19, ప్రభాతవార్త**



వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు వహించాలని మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ గల డీలర్ల వద్ద నుంచే కొనుగోలు చేయాలని, వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్స్ వద్దనుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. బిల్లును పంట కాలం పూర్తయేవ్వరకు భద్రపరచుకోవాలని, లైసెన్సు లేని వ్యాపారుల నుండి కొనవద్దని, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. బిటి 3 పత్తి విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, గడ్డిమందు తట్టుకునే రకాలు అంటూ బిసి 3 విత్తనాలు అమ్ముతున్నా గాని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ లేకపోతే చర్యలు తప్పవు

## - వైరా రవాణా శాఖ అధికారి వరప్రసాద్



**వైరా,మే19,ప్రభాతవార్త:**

వైరా మండల పరిధిలో స్కూల్స్ యాజమాన్యం జూన్12న పాఠశాలల పున: ప్రారంభం రోజు నుండి స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ తనిఖీ చేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు వైరా రవాణా శాఖ అధికారి వరప్రసాద్ అన్నారు. వైరా రవాణా యూనిట్ ఆఫీస్‌లో పాఠశాల యాజమాన్యాలతో ఆర్‌టివో ఆధ్వర్యంలో వాహనాల ఫిట్‌నెస్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టివో వరప్రసాద్ మాట్లాడుతూ వచ్చే నెల జూన్12న పాఠశాలలు తరిగి పున: ప్రారంభం కానున్న నేపద్యంలో యాజమాన్యాలు తమ బస్సులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌వోసి) ధృవీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు లేవని తేలితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాహనాల తనిఖీ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేంసూరు మండలంలో జీలుగు విత్తనాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాగమయి





*వేంసూర్, మే 19, ప్రభాతవార్త:*
వేంసూరు మండలంలోని కందుకూరు మరియు భరిణపాడు గ్రామాల్లో సోమవారం రోజున రైతన్న లకు జీలుగు విత్తనాలను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని, దేశం లో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు బట్టి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల,పొంగులేటి మరియు రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ వెంకటప్పరెడ్డి,కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి,సొసైటీ కూరపాటి నాని,ఏవో,ఏఈఓ,,ప్రభుత్వ అధికారులు,వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డిమరియు వేంసూరు మండలం, కందుకూరు మరియు భరిణపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు రాజేష్, శివకృష్ణ, శ్రీను, రాంబాబు, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి

*పెనుబల్లి, ప్రభాతవార్త, మే 19:*
అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. వి ఎం బంజర్ రింగ్ సెంటర్లో సుందరయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి రిటైర్డ్ జడ్జి దేవ మందిరం పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ సుందరయ్య తన శ్వాస ఉన్నంతవరకు పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారన్నారు. భూస్వామి కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారన్నారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలికి పోగు వెంకటేశ్వరరావు, అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు మిద్దె స్వామి, తాపీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుడ్డయ్య, తడికమళ్ళ చిరంజీవి, కండి సత్యం, తాండ్రరాజేశ్వరరావు, చిట్టి మోదుల కృష్ణ, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కండి


### - పుచ్చలపల్లి ఆశయ సాధన కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండండి
### - తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి



*తల్లాడ, మే 19, ప్రభాతవార్త*
చిన్నతనం నుండే పుచ్చలపల్లి సుందరయ్య దళితులతో స్నేహభావంగా ఉంటూ వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో త్వరలో గ్రామ గ్రామాన తిరిగి ఎంతకైనా ప్రభుత్వ విధానాలపై తిరగబడతామని తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి హెచ్చరించారు. సోమవారం రాత్రి కుర్నవల్లిలో పుచ్చలపల్లి 20వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ మొన్నటి వరకు పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాలపై సిపిఎం ఆధ్వర్యంలోనే ఉద్యమాలు చేశామని, భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఎర్ర జెండా ఆధ్వర్యంలో పోరాటాలు చేసేందుకు కార్యరూపం చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. పేద వాడు పేదవాడిగానే ఉంటున్నాడని, ప్రభుత్వ విద్య పేదలకు, దళితులకు ఉచితంగా అందివ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని, పేదవాడికి ఉచిత విద్య, వైద్యం, ఉన్నత చదువులు కావాలనే కోరుకునేది ఒక్క సిపిఎం పార్టీయేనని గుర్తు చేశారు. విద్య వ్యాపారంగా మారిందని, సామాన్యుడు ఇంటర్ చదవాలన్నా లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందని, పేదవాడు ఉన్నత చదువులు చదివేది ఎన్నడని ప్రశ్నించారు. పేద వాడికో వైద్యం, ధనవంతులకు ఓ రకమైన వైద్యం అందిస్తున్నారని ఆదివాసీల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని గుర్తు చేశారు. పుచ్చలపల్లి ఆశయ సాధన కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

### - జూన్ 1 లోపు సర్టిఫికెట్లతో పాఠశాలలను సంప్రదించాలి
### - కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ప్రేమ్ కుమార్




*కారేపల్లి,మే19 ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన కారేపల్లి లో గమోడల్ పాఠశాలలో ప్రవేశాలకై అర్హత సాధించిన విద్యార్థుల జాబితాను పాఠశాల నోటీసు బోర్డులు అందుబాటులో ఉంచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. ప్రేమ్ కుమార్ తెలిపారు.సింగరేణి మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలను సోమవారం విడుదల చేసినట్లు తెలిపారు.6,7,8,9,10తరగతులకు గాను ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు గత నెల 27వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించామన్నారు. పాఠశాలలో ప్రవేశం పొందే విద్యార్థులు ఒరిజినల్ ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్(టీసీ), స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయం సర్టిఫికెట్, మూడు పాస్ ఫోటోలు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ లను ఈనెల 20వ తేదీ నుండి జూన్ 1వ తేదీ లోపు ఎ ం ం ్ ్ శ ల ల ల్ సమర్పించాలని అన్నారు.




## గత ప్రభుత్వాన్ని తిడుతూ పోతే సమస్యలు పరిష్కారం కావు

### - ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు పరచాలి

*పెనుబల్లి, ప్రభాతవార్త, మే 19:*



శాసనసభ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు కి ఇచ్చిన హామీలు అమలుపరచకుండా గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీని తి ట్టుకుంటూ పోతే ప్రజా సమస్యలు పరిష్కారం కావని ..సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు ప్రభుత్వాన్ని విమర్శించారు. పెనుబల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలను అమలు చేయాలని రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇళ్ళను రాజీవ్ వికాస్ లోను ఇవ్వాలని పోడు సాగు చేసుకుంటున్న రైతులకు కరెంటు మోటార్లు ఇవ్వాలని ఎస్సీ, బీసీల పోడు సాగుదారులపై ఫారెస్ట్ దాడులు ఆపాలని సిపిఎం పార్టీ పెనుబల్లి మండలం కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పేరుతో పది సంవత్సరాలు సాగదీసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల రూపాయలు లబ్ధి చేకూరే లాగా వర్తింప చేసి ఇల్లు మంజూరు చేయాలన్నారు. నూతన పెన్షన్లు అమలుపరచాలని నాలుగు వేల రూపాయలకు పెన్షన్ పెంచాలని కార్డు లేని ప్రతి బీద వారికి కొత్త పెన్షన్లు మంజూరు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా పూర్తిగా అమలుపరచాలని కౌలుదారులకు సంవత్సరానికి 12000 రూపాయలు అందించాలని ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి ఖండే సత్యం చెమట విశ్వనాథం మిట్టపల్లి నాగమణి గుడిమెట్ల బాబు భూక్య ప్రసాద్ చిలక రామచంద్రు నల్లమల అరుణ ప్రతాప్ కుంజ రాములు సరసమ్మ నీలమ్మ విజయ కుమారి రమాదేవి చిలక రమణ పోతిని బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి టీచర్ (లక్ష్మీ)కు నివాళులు

*కల్లూరు, మే 19, ప్రభాతవార్త:*



ఇటీవల కల్లూరు విద్యానగర్ కు చెందిన రిటైర్డ్ టీచర్ దయాల లక్ష్మి వృద్ధాప్య సమస్యలతో వ ర మ వ ద ించ గా వి ష ్ య ్ ం ం తెలుసుకున్న నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్కినేని కిషోర్ కుమార్ లక్ష్మీ టీచర్ నివాసానికి వెళ్లి, చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీచర్ తో ఉన్న అనుభవాలను వారి కుమారుడు దయ్యాల కిషోర్ దత్తుతో పంచుకున్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట వారి అన్నయ్య రిటైర్డ్ టీచర్ వెంకట్ రాంప్రసాద్, మండవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలికి రోజుకి రూ.600లు ఇవ్వాలి

**- వ్య.కా.సంఘం, రైతు సంఘం నేతలు కె.వి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు డిమాండ్**

**- ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు**



**నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్త:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలందరికీ రోజు కూలి రూ. 600లు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.రామిరెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని భైరవునిపల్లి, చెన్నారం గ్రామాల లోని గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశంలోను, నేలకొండపల్లి, సిపియం పార్టీ కార్యాలయంలో సిపియం, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం, జరిగిన సభలో కె.వి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి హామీకి పూర్తిగా నిధులు తగ్గించిందని, తెలంగాణ రాష్ట్రానికి కేవలం 6 కోట్ల పని దినాలు మాత్రమే కేటాయించడం పేదల పొట్టలు కొట్టడమేనన్నారు. అమరజీవి సుందరయ్య స్ఫూర్తితో ఉపాధి హామీ కూలీలు ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని, రోజుకి 600 రూపాయల కూలీ కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. పని ప్రదేశంలో కూలీల రోజు వారి రెండు ఫోటోల విధానం ఎత్తివేయాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పంట కాలువలు, దుగాలు బాగు చేసే పనులను ఉపాధి హామీ పనుల క్రింద తిరిగి ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల నాయకులు మారుతి కొండలరావు, బొడ్డు మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు పెదపాక మల్లేశ్వరరావు, సంఘం మండల నాయకులు పెదపాక భాస్కరరావు, రావెళ్ల అజయ్ కుమార్, కాల్వ కోటేశ్వరరావు, దిడ్డి లావణ్య, సురేష్, మధుబాబు, పసుపులేటి నారాయణ, మాతంగి సామ్రాజ్యం, మాతంగి వీరలక్ష్మి పెదపాక ప్రసాదు, కాసాని తిరపమ్మ, పిట్టల నరసమ్మ, జిడుగు బాబు, చట్టు సుగుణ, చట్టు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 60 సీసాలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ ఎస్సై రతన్‌రెడ్డి

**- ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్‌పై, మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు**







**వైరా,మే19,ప్రభాతవార్త:**

వైరా మండలంలో బెల్టు షాపులు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఆదివారం రాత్రి సమయంలో మద్యం సీసాలు పట్టుబడటమే అందుకు నిదర్శనం. గత రాత్రి నుంచి మద్యం రేట్లు అధికంగా పెరగడంతో మద్యం అక్రమ రవాణాలో ఆర్‌కె బార్ రెస్టారెంట్ సిబ్బంది కీలకపాత్ర పోషించడం గమనార్హం. ఈ మేరకు స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రతన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. వారి కథనం ప్రకారం....మండలంలోని స్థానిక ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ నుంచి అక్రమంగా మద్యం తరలుతుంది అని సమాచారం రావడంతో ఎస్సై రతన్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లగా ఆ సమయంలో ఒక వ్యక్తులు ఒక పెద్ద సంచితో నడుచుకుంటూ వెళుతుండగా ఆ వ్యక్తిని ఆపి సోదాలు చేయగా అతని దగ్గర ఉన్న పెద్ద సంచితో 60 మద్యం సీసాలు సుమారు రూ.8వేలు విలువ చేసే మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించారు. అతనిని అదుపులోకి తీసుకొని విచారించా, స్టేజిపినపాక గ్రామానికి చెందిన వ్యక్తిగా తేలింది. ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ నుంచి తెస్తున్నట్లు చెప్పారు. ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ సిబ్బంది కలిసి సీసాకి రూ.20లు అదనంగా తీసుకొని ఇచ్చినట్లు తెలిపారు. దీంతో వారిని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

## వైకుంఠధామంలో మౌలిక వసతులు కల్పించాలి

**- ఎంపీడీవోకి పలువురు వినతి**



**కారేపల్లి మే 19 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గల వైకుంఠధామం యందు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బిజెపి నాయకులు తురక నారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ కారేపల్లి గ్రామం నందుగల హిందూ స్మశాన వాటికలో ఉన్న బోరు పనిచేయడం లేదని తెలిపారు. అదేవిధంగా గతంలో ఈదురుగాలులకు గదుల కు సంబంధించి షెడ్డు పై కప్పులు పడిపోయాయని ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్మశాన వాటిక యందు పెండింగ్ పనులను తక్షణమే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తురక రాంబాంబు పోతు నర్సయ్య మేదరి కొత్తమల శ్రీను, యదవ్ పాశం నాగేశ్వరరావు,, పోతు రాములు, పత్యం, శ్రీనువాస్ రెడ్డి, యకయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులంతా హాజరు కావాలి

**- వానాకాలం సాగుకు సమాయత్తం కండి**

**- వరి, పత్తి పంటలపై అవగాహన పెంపొందించుకోండి**

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, మే 19 ప్రభాతవార్త:**



కామేపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫ రెన్స్ మంగళవారం ఉదయం 10 గంటల కు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలి పారు. వానాకాలంలో సాగుకు సమాయ త్తం కార్యక్రమం లో భాగంగా వరి, పత్తి పంటల పై రైతులకు శాస్త్రవేత్తలు కాన్ఫరె న్స్ ద్వారా పలు సలహాలు,సూచనలు చే స్తారని తెలిపారు. మండల పరిధిలోని రై తులు ఈ కాన్ఫరెన్స్ కు హాజరు కావాలని కోరారు. సదవ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సందేహాలను కూడా నివృత్తి చేసుకోవచ్చునని తారా దేవి తెలిపారు.




## ఇందిరమ్మ ఇళ్ళలో దివ్యాంగులకు 5శాతం కేటాయించాలి

**-జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన దివ్యాంగుల టిడిజేఏసి చైర్మన్**

**నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్తః**



దివ్యాంగుల కోటాలో భాగంగా ప్రతి గ్రామంలో అయిదు శాతం ఇందిరమ్మ ఇళ్ళు దివ్యాంగులకు కేటాయించాలని దివ్యాంగుల టిడిజేఏసి చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు పివి చలమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం ఖమ్మం కలక్టరేట్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ముజిమ్మిల్‌ఖాన్‌కు ఆయన వినతిపత్రం అందచేసారు. జిల్లా లోని అన్ని మండలాల లోని గ్రామాలలో దివ్యాంగుల కోటాను అమలు చేయాలని ఆయన చెప్పారు. మంగాపురంతండాకు చెందిన దివ్యాంగులైన భార్య,భర్తలు తేజావత్ వెంకటేశ్వర్లు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదని ఫిర్యాదు చేసారు. దీంతో స్పందించిన జిల్లా కలక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ దివ్యాంగులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు రామకృష్ణ, బ్రహ్మయ్య, వెంకట్, గోపి, రాజ్, రేణుకతో పాటు మరి కొంత మంది దివా ్యంగులు పాల్గొన్నారు.

## 23న శ్రీవేంకటేశ్వరస్వామి దేవుని భూముల కౌలు వేలం

**నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్తః**



2026-27, 2027-28 అనగా మూడేళ్ళకు గాను నేలకొండపల్లి గ్రామం లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంకు సంభందించిన మాన్యం భూములు ఈ నెల 23వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణ నందు దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో కౌలు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ కనమర్లపూడి రమేష్, దేవాదాయ, ధర్మాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి కాముని శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం మాన్యం భూముల కౌలు వేలంలో పాల్గొన దల్చిన వారు మరింత వివరాల కోసం దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారిని సంప్రదించాలని వారు తెలిపారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, మే 19, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు.ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాధగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

**వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం**



కొత్తగూడెం, మే 19 ప్రభాతవార్త:

జిల్లాలో ఉన్న వాహనాలన్నిటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయ పరిశీలనకు విచ్చేసిన వరంగల్ డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్ణీత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని లేనియెడల అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ మరియు పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, కొత్తగూడెం ఎం వి ఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎం వి ఐ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే పనిచేస్తాం

**అనుక్షణం అందుబాటులో ఉంటాం**

**దమ్మపేట తహశీల్దార్ భగవాన్‌రెడ్డి**



దమ్మపేట-ప్రభాతవార్త

అదేసమయమైనా తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని దమ్మపేట నూతన తహశీల్దార్ బి.భగవాన్‌రెడ్డి అన్నారు. డిటి వాణి నుంచి సోమవారం ఆయన పదవీబాధ్యతలు తీసుకుని విధుల్లో జాయినయ్యారు. ఈ సందర్భంగా రెడ్డిని కలిసిన ప్రభాతవార్తతో ముచ్చటిస్తూ..,త్వరలో ప్రతీ ఒక్కరికీ చేరువ కానున్న "భూభారతి" యాప్ సంతృప్తికర ప్రతిఫలాలందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిద్వారా చాలాకాలంగా పేరుకుపోయిన అనేక రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునే వీలుచిక్కుతుందని, ఆమేరకు తమ సిబ్బంది పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గతంలో తానిక్కడ డిటి గా పనిచేసిన అనుభవరీత్యా మండల భౌగోళిక స్వరూపం తనకు తెలుసునని, కాబట్టి ప్రజలసమస్యలన్నీ దాదాపు తనకు క్షుణ్ణంగా తెలిసినవేన న్నారాయన. సామాన్యులకు అందాల్సిన ప్రతీ సేవలోనూ ఎట్టిపరిస్థితుల్లోనూ జాప్యం ఉండకుండా జాగ్రత్తపడతామని ఆయన నొక్కిచెప్పారు.

**ఐదుమాసాలకు మోక్షం**

గత ఏడాది చివర్లో రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి ఇక్కడి కార్యాలయాన్ని తనిఖీ చేసిన తదనంతర పర్యవసానాలు..,ఇన్ని నెల్లపాటు తహశీల్దార్ లేకుండా చేశాయి. మంత్రి సందర్శనకు కొన్నాళ్ళముందే తహశీల్దార్ నరేష్ శెలవుపై వెళ్ళిపోవడం, ఆ తర్వాత తిరిగి ఇక్కడికి "రాలేకపోవడం- రానీయకపోవడం" చివరికి ఈరోజున ఆయనకు కురవిలో పోస్టింగ్ ఇవ్వడం వంటి ఆసక్తికర పర్యవసానాలు చకచకా జరిగిపోయాయి. ఇన్నినెల్లపాటు పూర్తికాల తహశీల్దార్ లేకపోవడం మూలంగా చాలా సమస్యలు అపరిష్కృతంగా పేరుకున్నాయి. వీటన్నింటినీ సమర్థవంతంగా పరిష్కరించే అవకాశం భగవాన్‌కి దక్కింది.



## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం మే 19 ప్రభాతవార్త:



2024,25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈసారి పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం7635 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారికి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పత్రాల బండల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలోకి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా నిర్ణీత ప్రాంతాలకు జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అందరు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీ. సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి సిహెచ్ వెంకటేశ్వరరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి, పోలీస్ శాఖ నుండి ఎస్ బి ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ట్రాన్స్ కో, పోస్టల్ శాఖ ఏ ఎస్ పి చిన్న యాకయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్, జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి రమణారావు మరియు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.